Published from Ananthapuramu

RNI NO:APTEL/2023/90641

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com

## కావలెను

లోకల్ RNI కలిగి అక్రిడేషన్ కు అన్ని అనుమతులతో ప్రతిరోజు ప్రింటింగ్ అవుతున్న ప్రజాభూమి దినపత్రికకు అనంతపురం జిల్లాకు బ్యూరో ఇంఛార్జి, శ్రీసత్య సాయి జిల్లాకు బ్యూరో ఇంఛార్జి, కదిరి,పుట్టపర్తి, మడకశిర, పెనుకొండ, రాప్తాడు,రాయదుర్గం, కళ్యాణ దుర్గం,ఉరవకొండ, తాడిపత్రి, సింగనమల నియోజకవర్గాలకు నియోజకవర్గ ప్రతినిధులు కావలెను.
ఆసక్తి గల అభ్యర్థులు సంప్రదించండి.

చీఫ్ ఎడిటర్
95021 16677

అనంతపురము ANANTHAPURAMU

| సంపుటి:02 | సంచిక:293 | మంగళవారం | జులై 22, 2025 | ఎడిటర్: కె.పురుషోత్తమకుమార్ | పేజీలు :8 | వెల: 3 రూ |
|---|---|---|---|---|---|---|
| Vol.No.02 | Issue No.293 | Tuesday | 22 July 2025 | Editor: K.Purushothamakumar | Pages 8 | Rs 3\- |

published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana



# పదవులు రావాలంటే ప్రాణాలు తీయాలా...!?

**శ్రీకాళహస్తీశ్వర కోటా వినూత కటకటాల వెనుక ఉన్న కథేంటి..**
**రెండు రాష్ట్రాలు విభిన్న వాదనలు..**
**రాయుడి ప్రాణం వెనుక చీకటి కోణం ఛేదించే వాడేవరు...**
**వినూత వెనుక ఉన్న వినూత్న కథ బైటికి వస్తుందా..**
**శ్రీకాళహస్తి క్రైం కథ కంచికి చేరుతుందా ...చేరిందా...?**

**ప్రజలాదరిస్తే ప్రజా ప్రతినిదులవుతారు...**
**అందుకోసం ఎన్ని పాడు పనులైన చేస్తారా ...**
**కోట వినూత వెనుక ఉన్న అసలు కథేంటి...**
**కారు డ్రైవర్ ను చంపేంత కసి ఎందుకో...**
**పచ్చబొట్టు చేరిగి పోవడానికి కారణమేమిటీ...?**
**పదిహేనళ్ల తరువాత ప్రాణం తీసేంత పెద్ద తప్పు జరిగిందా..**

**మీడియా కథనాలలో వెల్లడి అవుతున్నవి నిజాలైతే...**
**డ్రైవర్ నుంచి వ్యక్తిగత వ్యవహారాలు చూడడంలో...**
**ఏ వ్యవహరం తిప్పికొట్టిందో మరి..**
**ఆ వ్యవహారం అన్నది నిజము కాదుగా...**
**బొజ్జల గ్యాంబ్లింగ్ కూడా ఉన్నట్లేనా...**
**శ్రీనివాస్ అలియాస్ రాయుడు చేసిన తప్పేంటీ..**

(రామమోహన్ రెడ్డి)

'యత్ర నార్యస్తు పూజ్యంతే, రమంతే తత్ర దేవతాః' అని మన సంస్కృతి చెబుతుంది. ఎక్కడైతే స్త్రీలు గౌరవింపబడతారో అక్కడ దేవతలు కొలువుంటారు అని దీని అర్థం. స్త్రీ స్వభావమే ఆదిమాతృత్వం. కుటుంబాన్ని కాపాడే బలం, సమాజంలో వెలుగులు నింపే శక్తి, భవిష్యత్ పల్లవించే ప్రేమ స్త్రీల గొప్పతనం.కానీ ఈ కథా చిత్రం లో కోటా వినూత క్రైం స్టోరీ వింటుంటే కొత్త అర్థాలు తెలిపే శాస్త్రం ఇంకా రచించిన మహానుభావులేరన్నది తెలుస్తున్నది. శ్రీకాళహస్తీ నియోజకవర్గ పరిధిలో పదవుల పందేరం లోదారుణ హత్య కుగురి కాబడి విఘత జీవిగా తమిళనాడు నదిలో లభ్యమైన కోటా వినూత కి అత్యంత నమ్మశక్యం ఉన్నా రాయుడి మరణం వెనుక ఉన్న మిస్టరీకి తెరపడిందా లేక తెరవెనుక ఉన్న అసలు కథ బైటికి వస్తుందా అనే సందేహాలు అనేకం వ్యక్తమవుతున్నాయి. కోటా వినూత ఏలాంటి రాజకీయ నేపథ్యం లేని కుటుంబం నుంచి వచ్చి ఈ సమాజ మార్పు కోసం జనసేనా ని పవన్ కళ్యాణ్ స్థాపించిన జనసేన పార్టీ లో నుంచి రాజకీయ ప్రస్థానం మొదలై ఎమ్మెల్యే కావాలని కలలు గన్న వీర వనిత. పదవి కావాలని కోరుకోవడం లో ఎవరూ తప్పు బట్టరు కానీ ఆ పదవి కోసం పాడు పనులకు ఒడిగట్టడడం అనేదే ఇక్కడ ప్రధాన సమస్య. ప్రజాక్షేత్రం లో ప్రజలు మన్ననలు పొంది ప్రజాప్రతినిధులు కావడమనేది అనాదిగా వస్తున్న ఆచారం. అయితే వర్తమాన కాలంలో అక్రమ మార్గం లో కూడా అమాత్యులు అవుతుండటం కూడా అనేకం చూస్తున్నాం. ధనమేరా అన్నిటికీ మూలం అన్న నానుడి బాగా నేడు పని చేస్తున్న తరుణంలో కోటా వినూత కూడా ఆర్థికంగా బలంగా ఉండటంతో రాజకీయ ప్రస్థానం మొదలు పెట్టింది.

మిగతా 2లో..



## బంగ్లాదేశ్‌లో పాఠశాలపై కూలిన యుద్ధ విమానం.. 19కి పెరిగిన మృతుల సంఖ్య..



ఢాకా:బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలోని ఉత్తర ప్రాంతంలో ఉన్న మైల్‌స్టోన్ స్కూల్ అండ్ కాలేజ్ ప్రాంగణంలో సోమవారం ఓ యుద్ధ విమానం కూలిన ఘటనలో మృతుల సంఖ్య 19కి పెరిగింది. మృతుల్లో 16 మంది విద్యార్థులు, ఇద్దరు టీచర్లు, ఒక పైలెట్ ఉన్నారు. ఈ మధ్యాహ్నం జరిగిన ఈ ప్రమాదంలో, గాయపడిన వారి సంఖ్య ఇంకా స్పష్టంగా తెలియరాలేదు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. కూలిపోయిన విమానం ఎఫ్-7బీజీఐ రకానికి చెందినది. ఇది చైనా జె-7 యుద్ధ విమానానికి అధునాతన వెర్షన్. బంగ్లాదేశ్ వాయుసేన వద్ద ఉన్న 16 విమానాల్లో ఇది ఒకటి. స్థానిక నివేదికల ప్రకారం, ఎఫ్-7బీజీఐ విమానం

మిగతా 2లో..



**మహిళలకు ప్రభుత్వం ఇస్తున్న రాయితీ వివరాలతో టిక్కెట్ల జారీ**
**రాష్ట్రంలో ఇకపై ఏసీ ఎలక్ట్రానిక్ బస్సులు మాత్రమే కొనుగోలు**
**సొంతంగా విద్యుత్ ఉత్పత్తి-చార్జింగ్ స్టేషన్లతోనే స్వయంసమృద్ధి**

## మహిళలకు ఆర్టీసీ ఉచిత బస్సు పథకంలో 'జీరో ఫేర్ టిక్కెట్'

**ఆగస్ట్ 15 నుంచి పథకం అమలుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశం**

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
ఆగస్టు 15 నుంచి మహిళలకు అమలు చేయనున్న ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణ పథకంలో మహిళలకు 'జీరో ఫేరో టిక్కెట్' ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. ఎక్కడ నుంచి ఎక్కడకు ప్రయాణం చేస్తున్నారు... ఉచిత ప్రయాణంతో ఎంతమేర వారికి డబ్బులు ఆదా అయ్యాయి... 100 శాతం ప్రభుత్వం ఇస్తున్న రాయితీ... వంటి వివరాలు ఆ టిక్కెట్‌లో పొందుపరచాలని చెప్పారు. జీరో ఫేర్ టిక్కెట్ ఇవ్వడం ద్వారా ఎంత లబ్దిపొందారనే విషయం రాష్ట్రంలోని మహిళా ప్రయాణికులు అందరికీ సులభంగా తెలుస్తుందని ముఖ్యమంత్రి అన్నారు. ఇందుకు సంబంధించి సాఫ్ట్‌వేర్ సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. సోమవారం సచివాలయంలో మహిళలకు ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణ పథకంపై అధికారులతో ముఖ్యమంత్రి సమీక్షించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకంతో ఏ ఏ రాష్ట్రాలకు ఆర్థికంగా ఎంత భారం పడింది... మన రాష్ట్రంలో ఎంత వ్యయం కానుందనే అంశాలపై అధికారులతో ముఖ్యమంత్రి చర్చించారు. ఎట్టిపరిస్థితుల్లో పథకాన్ని ఆగస్ట్ 15 నుంచి సమర్ధవంతంగా అమలు చేయాలని ఆదేశించారు.

మిగతా 2లో..



## పార్లమెంట్‌లో మాట్లాడే అవకాశం ఇవ్వట్లేదు

### - అధికార పక్షంపై రాహుల్‌గాంధీ ఫైర్

న్యూఢిల్లీ:పార్లమెంటు సమావేశాల సందర్భంగా అధికార పక్షంపై కాంగ్రెస్ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ విమర్శలు గుప్పించారు. లోక్‌సభ సమావేశాల్లో తనకు మాట్లాడే అవకాశం కల్పించలేదని మండిపడ్డారు. పార్లమెంట్ సమావేశాల్లో అధికారపక్ష సభ్యులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కేంద్ర మంత్రులకు మాట్లాడే అవకాశం కల్పించారని, తనను మాత్రం మాట్లాడనివ్వలేదని ఆయన ఆరోపించారు. సభ వాయిదా పడిన అనంతరం పార్లమెంట్ ఆవరణలో రాహుల్ గాంధీ మీడియాతో మాట్లాడారు. 'సభలో రక్షణ మంత్రిని మాట్లాడేందుకు అనుమతించారు.

మిగతా 2లో..




# సిగ్గు పడాల్సింది ప్రజలా ...అధికారులా...?

**కూటమి నాయకుడైతే అక్రమ కట్టడాలు కట్టొచ్చా...**
**పచ్చనోట్ల కోసం పదవి బాధ్యతలు విస్మరిస్తారా...**
**ప్రదీప్ అని పేరు కనిపిస్తే అంత కంగారులేల...**
**ఈ కంగారు కట్టడం కట్టడానికి కాగితాలు ఇచ్చేముందర ఉండదా...**
**మీ అవినీతి కోసం ఎవర్నీ ఆవినీతి పరులు చేస్తారు...**
**కాసులిస్తే కాపు కాస్తారు...లేదంటే కొంపలు కూలుస్తార...**
**వీరి కొంపలు బాగు కోసం ఇంకెన్ని కానీ పనులు చేస్తారు..**
**కట్టింటే మురళి...కట్టడానికి అనుమతి ఇచ్చే మురళి అనుకుంటే చాలా...**
**కార్పొరేషన్ ఉండేదెందుకు...ఇన్ని కోట్ల జీతాలు ఇచ్చే దెందుకు...**
**అక్రమ కట్టడాలను అపలేని ఈ అధికారుల దర్పమ్ దేనికోసం...**
**ఇంత అన్యాయం చేస్తోంటే అడిగే వారు లేరా.. ఉన్నా ఉపయోగం లేదా...**
**సందు గొందుల్లో ఏమిటీ సరిలేని కట్టడాలు...**
**ఇంకెంత కాలం ఈ అన్యాయం...**
**అవినీతి అధికారుల ఆట కట్టించే వారు లేరా...**
**40 డివిజన్ లో ఇంత అన్యాయమా...**
**అనుమతులు ఉంటే అంత ఉలికి పాటు ఎందుకు...**
**బీల్డింగ్ ఫోటో..బి ఎల్ ఓ ప్రదీప్ అని పేరు వస్తేనే అంతలా బెదరడం అంటే...?**
**ఇది బెదరడమా.. బెదిరించడమా ..?**
**ఓ బి ఎల్ ఓ గారు ఇదేనా మీ బాధ్యత...**
**మీరే కన్నాలు వేస్తారు... సున్నాలు పూయిస్తారా...**
**మీ బాధ్యత ఎంత గొప్పదన్నా...**
**మీ నిజాయితీకి నిండు మనస్సుతో నమస్కరించాల్సిందే...!**
**ఏమిటా సందు గొందుల్లోని సడెమియా...ఏమిటా శాఖ అధికారుల చేతివాటం...**

(ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి,విజయవాడ)

"నిగ్గదీసి అడుగు ఈ సిగ్గులేని జనాన్నిఅగ్గితోటి కడుగు ఈ సమాజ జీవశ్చవాన్ని"అన్నాడు సిరివెన్నెల. ఇక్కడ ఎవరిని నిగ్గదీసి అడిగినా అడిగే వారికి సిగ్గులేకుండా పోతుంది తప్ప పదే పదే అడ్డగడ్డి కోసం అడ్డదారి త్రోక్కే అధికారులకు సిగ్గులేకుండా పోతుందని అనక తప్పని పరిస్థితి.

మిగతా 2లో..

ప్రజాభూమి

## మన తెలుగు బిడ్డను ఉత్సాహపరుదాం: కోనేరు హంపి ఘనతపై సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ స్పందన

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

భారత గ్రాండ్‌మాస్టర్ కోనేరు హంపీ చెస్ ప్రపంచంలో చరిత్ర సృష్టించారు. ఫిడే మహిళల వరల్డ్ కప్ సెమీఫైనల్స్‌కు చేరుకున్న తొలి భారత మహిళగా ఆమె నిలిచారు. ఈ ఘనత సాధించిన హంపీపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ ప్రశంసల వర్షం కురిపించారు."మన తెలుగు కుమార్తె ప్రపంచ వేదికపై కాంతులు విరజిమ్ముతోంది. గ్రాండ్‌మాస్టర్ కోనేరు హంపీ ఫిడే వరల్డ్ కప్ సెమీఫైనల్స్‌కు చేరుకున్న తొలి భారత మహిళగా నిలిచినందుకు అభినందనలు. నీ ఘనత దేశవ్యాప్తంగా మమ్మల్ని గర్వించేలా చేస్తోంది. ఈ విజయం అసంఖ్యాకంగా ఇతరులకు స్ఫూర్తినిస్తోంది. చెస్ బోర్డుపై నీవు మరిన్ని ప్రభావవంతంగా రాణించాలని కోరుకుంటున్నాం అమ్మా!". అంటూ ఏపీ సీఎం చంద్రబాబు ఆకాంక్షించారు. "భారత చెస్‌కు చారిత్రక మైలురాయి! గ్రాండ్‌మాస్టర్ కోనేరు హంపీ ఫిడే మహిళల వరల్డ్ కప్ సెమీఫైనల్స్‌కు చేరుకున్న తొలి భారత మహిళగా నిలిచినందుకు హృదయపూర్వక అభినందనలు! ఐఎం యుక్సిన్ సాంగ్‌పై ఆమె ప్రదర్శించిన అద్భుతమైన కౌంటర్ అటాకింగ్ ఆటతీరు ఆమె ఓర్పు, నైపుణ్యం, వ్యూహాత్మక పటిమను చాటింది అని అన్నారు.

# సంపాదకీయం

## పిఠాపురం వైసీపీలో సంచలనాలు నమోదవుతాయా ?




పిఠాపురం అసెంబ్లీ నియోజకవర్గంలో జనసేన బలంగా తయారు అయింది. ఎందుకు అంటే అక్కడ నుంచి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఎమ్మెల్యేగా ఉన్నారు. పైగా ఆయన ఉప ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఇక పిఠాపురంలో జనసేన టీడీపీ కూటమి కట్టాయి. బీజేపీ మద్దతు ఉంది. దాంతో 2024లో వార్ వన్ సైడ్ అయింది.ఇపుడు కూడా అలాగే సీన్ ఉంది. పైగా 2019 నుంచి 2024 దాకా వైసీపీ నుంచి ఎమ్మెల్యేగా కొనసాగిన పెండం దొరబాబు ఎన్నికల అనంతరం జనసేనలోకి తన అనుచరులతో కలసి చేరిపోయారు. దాంతో వైసీపీ బలహీనపడుతూ వస్తోంది. ఈ నేపథ్యంలో పిఠాపురం నుంచి 2024 ఎన్నికల్లో వైసీపీ తరఫున పోటీ చేసి పవన్ చేతిలో ఓటమి పాలు అయిన వంగా గీత గురించి అంతా చర్చించుకుంటు న్నారు.ఆమె వైసీపీ తరఫున పెద్దగా కార్యక్రమాలు నిర్వహించడంలేదు అని అంటున్నారు. వైసీపీ రాష్ట్ర శాఖ ఏ పిలుపు ఇచ్చినా పిఠాపురంలో మొక్కుబడిగా సాగుతున్నాయని అంటున్నారు. దానికి కారణం ఆమె పెద్దగా ఆసక్తిని చూపించడంలేదు అని అంటున్నారు. పిఠాపురంలో జనసేన బలంగా ఉండటం మరో కారణంగా చెబుతున్నారు. ఇంకా కూటమికి నాలుగేళ్ల వరకూ అధికారం ఉంటుంది మధ్యలో ఆందోళనలు చేస్తే టార్గెట్ అవుతామని చాలా మంది వైసీపీ నేతలు కూడా తెర చాటు అవుతున్నారు. దాంతో వంగా గీత సైతం డీలా పడుతున్నారని అంటున్నారు. ఇక వైసీపీ ఎత్తిగిల్లకపోవడంతో పాటు ఆ పార్టీ పెద్దల చూపు టీడీపీ ఇంచార్జి అయిన వర్మ మీద ఉండడం కూడా ఆమెను పునరాలోచన పడేలా చేస్తోంది అని అంటున్నారు. తాను ఎంత తెగించి పోరాడినా 2029 ఎన్నికల నాటికి ఎవరు వచ్చి టికెట్ అందుకుంటారో తెలియని నేపథ్యంలో ఎందుకొచ్చిన గోడు అని ఆమె గమ్మున ఉంటున్నారు అని అంటున్నారు. ఇక మరో వైపు జరుగుతున్న ప్రచారం ఏమిటి అంటే పిఠాపురం వర్మ వచ్చే ఎన్నికల నాటికి వైసీపీ వైపు వస్తారని. ఆయనకు పవన్ ఉండగా ఎమ్మెల్యేగా కూటమి నుంచి పోటీ చేసే చాన్స్ దక్కదని అంటున్నారు. దాంతో ఆయనను లాగే ప్రయత్నాలు వైసీపీ మొదలెట్టింది అని అంటున్నారు. వర్మ వస్తే ఆయన వైపు ఉన్న అతి పెద్ద వర్గం కూడా వైసీపీ వైపు వస్తుందని అలా పార్టీ స్ట్రాంగ్ అవుతుందని పవన్ కి యాంటీగా పోటీ చేసే సత్తా వర్మకు ఉందని వైసీపీ నమ్ముతోంది. అందుకే ఆయనకు అనేక హామీలు ఇచ్చేందుకు సైతం సిద్ధపడుతున్నారు అని అంటున్నారు. ఇక వర్మ సైతం కూటమిలో అసంతృప్తిగా ఉన్నారని అంటున్నారు. మరి ఈ పరిణామాలు ఇలా సాగుతూండగానే వంగా గీత గతంలో ప్రజారాజ్యం లో పనిచేయడంతో పాటు మెగాస్టార్ చిరంజీవి కుటుంబంతో మంచి పరిచయాలు ఉండడంతో కచ్చితంగా ఆమె జనసేన వైపు వస్తారని అంటున్నారు. అందుకే ఆమె పార్టీ కార్యక్రమాల్లో పెద్దగా ఆసక్తి చూపించడం లేదు అని అంటున్నారు.

మొత్తం మీద పిఠాపురం రాజకీయం ఇప్పటికి అయితే ఎవరికీ అర్థమవకుండా ఉంది. కానీ అర్థం కావాలంటే కొంతకాలం పోవాలని అంటున్నారు. అపుడు వారు వీరు అవుతారని వీరు వారు అవుతారని అలా ఎవరు ఎక్కడ ఉంటారో ఒక క్లారిటీ వస్తుందని అంటున్నారు. ఏది ఏమైనా ఈ రోజున మాత్రం చూస్తే పిఠాపురంలో ఫ్యాన్ పార్టీ అయితే పెద్దగా తిరగడం లేదు అని అంటున్నారు. అక్కడ నాయకత్వం సమస్య ఉందని అధినాయకత్వం భావిస్తోంది అంటే గీత దాటేది ఎవరో వేచి చూడాల్సిందే.

# పదవులు రావాలంటే ప్రాణాలు తీయాలా...!?

మొదటిపేజీ తరువాయి

ఈ నేపథ్యంలో తన కారు డ్రైవర్ గా అదే ప్రాంతానికి చెందిన శ్రీనివాస్ అలియాస్ రాయుడిని ఎంచుకుని కాల క్రమేనా కోట వినూత కోటలోని అన్ని పనులు చక్కబెట్టే వ్యక్తిగత బాద్యత అప్పగించారు చంద్రబాబు, కోట వినూత దంపతులు. అయితే స్థానిక ప్రజల, అనేక రకాలుగా వస్తున్న ఊహాగానాలు, సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్న తీరు చూస్తే ఒక ఆడది ఇలాంటి బరితెగింపు పనులకు దిగిందా ఇలాంటి వారేనా ప్రజా సేవ చేసేది ఇలాంటి వారు చేసేది ప్రజా సేవ లేక ఇంకేదయినా అన్న మీమాంసకు పరిస్థితి దాపురిస్తుంది. తమ స్వార్థం రాజకీయ వికృత క్రీడలో ఒక నిండు ప్రాణాన్ని చిత్ర హింసలకు గురిచేసి తీయుడం చూస్తే అది కేవలం తమకు తీవ్రమైన ఇబ్బందులు రాబోతున్నాయనే కసి కోపం తప్ప ఇంకొకటి కాదని చెప్పలేమన్నది అనుకో వాలి. పదిహేనళ్ల ప్రయాణం లో ఏనాడు లేని నేరాలు ఘోరా లు నెడేందుకు జరిగాయన్నదే ఇక్కడ నిగ్గు తేలాల్సిన అంశం.అయితే ఆ నోట ఈ నోట అంటున్నట్లు కోట వినూత తన వ్యక్తిగత సహాయకుడు శ్రీనివాస్ అలియాస్ రాయుడి తో రహస్య ప్రేమాయణం నడిపారని ఆ ప్రేమాయణం వినూత కోటలు తెంచుకుంది ఎక్కడెక్కడికో వెళ్లి చివరికి సెల్ ఫోన్ లో కూడా చిత్రీకరించే స్థాయికి దిగజారి పోయాయా అన్నది నిజమా కాదా అన్నది నిగ్గు తేల్చాల్సిన అవసరం ఈ ప్రభు త్వం పై ఎంతయినా ఉంది.ఎందుకంటే అది కుటుంబ వ్యవహారం కాకుండా రాజకీయ రంగు పులుముకుని రాష్ట్ర రాజకీయాల్లో పెను దుమారమే రేపుతున్నాయి కాబట్టి. అందు లోనూ సమ సమాజ శ్రేయస్సుకోసం ఎన్నో అవమానాలు ,నిందలు భరించి ప్రజా సేవకోసం ఎన్నో పాట్లు పడి మహిళాభ్యుదయం కోసం పాటు పడుతున్న జనసేనాని పవన్ కళ్యాణ్ ఎంతో పవిత్రం గా భావించే జనసేన పార్టీ కి శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇంచార్జ్ గా మొన్నటి వరకు హత్య కేసులో అరెస్ట్ కాకముందు వరకు కోట వినూత కొనసాగింది కాబట్టి. ఒక వ్యక్తి ఒక యజమాని పేరు పచ్చబొట్టు వేయించుకున్నాడంటే అందులో ఉన్న లోగుట్టు పెరుమాళ్ళ కెఱుక అనాలా...లేక ఆ యజమాని పై ఆ సహాయకుడి కి ఉన్న గౌరవం అనాలా ..అయితే ఇక్కడ గౌరవం కంటే అగౌర వమైనా అర్థాలు బోలెడు బైట వినిపిస్తున్నాయి. అయితే కొన్ని కీలకమైన అంశాలు చాలా ఆసక్తి



రేకిస్తున్నాయి.కోట వినూత అరెస్ట్ సమయంలో చేసిన శపథం, చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు కూడా కొంత ఆలోచన, కొంత అనుమానం కలిగిస్తున్నాయి.శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యే సీటు విషయంలో ప్రస్తుత ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి కోట వినూత అడ్డుపడితే ఇబ్బంది వస్తుందని కోట వినూత సహాయకుడు శ్రీనివాస్ అలియాస్ రాయుడిని తనకు అనుకూలంగా మలుచుకుని వినూత వెనుక ఉన్న కోట రహస్యాలన్ని కూటమి పెద్దలకు చేర్చి వినూత రాజకీయ కోట కూలిపోయే విదంగా ఆనాడు చేసి ఆయనకు అడ్డంకి తొలగించుకున్నాడనేది అంతర్లీనంగా ఆ నోట ఈ నోట వినిపిస్తున్నాయి.అయితే ఆ క్రమంలో అప్పట్లో వినూత కు బొజ్జల కు ఒక రహస్య ఒప్పందం కూడా జరిగిందనే టాక్ ప్రస్తుతం ఈ హత్య ఉదంతం తరువాత చర్చకు దారితీ స్తున్నాయి.

జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ చేరిస్మా తో ఎమ్మెల్యే కావాలని కలలు కన్న కోటా వినూత శ్రీకాళహస్తి నియోజకవర్గములో దాదాపు రెండు కోట్ల రూపాయల వరకు తన సొంత డబ్బును వినియోగించినట్లు అక్కడి ద్వారా వెల్లడవుతుంది. ఆయితే తాను ఎమ్మెల్యే కావాలని అని కోట్లు ఖర్చు చేసిన కోట వినూత కూటమిలో భాగంగా శ్రీకాళహస్తీ సీటు టీడీపీ కి కేటాయింపు చేయడం తాను ఖర్చు చేసిన ఆ రెండు కోట్లు ఇవ్వాలని డిమాండ్ అందుకు ఆనాటి కూటమి అభ్యర్థి తాజా ఎమ్మెల్యే సరే నని గెలిచిన తరువాత ఏరు దాటాక తెప్ప తగలేసినట్లు బొజ్జల బుజాయించడం తో కేవలం శ్రీనివాస్ అలియాస్ రాయుడి మూలంగా తన నిర్మించుకున్న అందమైన కోట ఎటూ కాకుండా పోయిందనే కసి కోపం తో జూన్ 21 వతేది శ్రీనివాస్ అలియాస్ రాయుడు ని తాను దూరం పెట్టినట్లు ప్రకటించిన విషయం విదితమే. అయితే ఆ ప్రకటన తరువాత శ్రీనివాస్ అలియాస్ రాయుడి కోట లోని రహస్యాలు కొంతమంది మిత్రులకు ఎమ్మెల్యే బొజ్జలకు కూడా ఇచ్చి మరి కొన్ని రహస్యాలు తన వద్దే ఉంచుకోవడంతో కోటా వినూత ఆగ్రహం కట్టలు తెంచుకోవడముతో రాయుడిని చితకభాది ఆ చిత్రాలు తీసుకుందామని భావించిన నేపథ్యంలో చివరికి కంఠం లో ప్రాణం పోయి కూనం నదిలో కలిపే వరకు కోట వినూత కథ చేరిందని కథలు కథలు సోసియల్ మీడియా లో చక్కర్లు కొడుతున్నాయి. అయితే ఇక్కడ ఈ కోటా వినూత క్రైం స్టోరీలో వినూత్నమైన బైటికి రాని కథ ఒకటి ఉందని ఆరోపణలు గుప్పుమంటున్నాయి. కోట క్రైం మర్డర్ లో కూనం నది ఐడియా ఇచ్చి,తమిళనాడు పోలీసులకు ఈ కోటా వినూత ఆగ్రహనికి అసువులు బాసిన రాయుడి మృతదేహం తరలింపు సమాచారం కూడా ఆ ఎమ్మెల్యే నే అందించారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. అందుకే ఆరోజు అరెస్ట్ సందర్భంగా కోటా వినూత అంత కోపంగా అనేక విషయాలు వెల్లడి చేయడమే కాకుండా అందరి అంతు చూస్తానని అన్నట్లుగా ఆనాటి నేటి వరకు ఆ ప్రాంత ప్రజల తో పాటు కూటమిలో కూడా ప్రదాన చర్చ నడుస్తోందని గుసగుసలు వినిపిస్తున్నాయి. అయితే కోటా వినూత జైలునుంచి బైటికి వచ్చాక క్రైం స్టోరీ లోని అసలు కోణం బైటికి వస్తుందని అందరి నోట వినిపిస్తున్నాయి. అది ఎంతవరకు దారితీస్తుందో వేచి చూడాల్సిందే

## మహిళలకు ఆర్టీసీ ఉచిత బస్సు పథకంలో 'జీరో ఫేర్ టిక్కెట్'

మొదటిపేజీ తరువాయి

ఆర్టీసీని లాభాల బాట పట్టించండి : మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం త్వరలో అమలు చేస్తున్నందున ఆర్టీసీకి భారం కాకుండా... ఇతర ఆదాయ మార్గాలు పెంపొందించుకోవడం, నిర్వహణా వ్యయం తగ్గించుకోవడం ద్వారా సంస్థను లాభాల బాట పట్టించాలని ముఖ్యమంత్రి సూచించారు. లాభాల ఆర్జనకు ఎలాంటి మార్గాలున్నాయి.. ఎటువంటి విధానాలు తీసుకురావాలి... అనే దానిపై ఒక కార్యాచరణ రూపొందించాలన్నారు. మరోవైపు రాష్ట్రంలో ఇకపై ఏసీ ఎలక్ట్రానిక్ బస్సులు మాత్రమే కొనుగోలు చేయాలని అధికారులకు ముఖ్యమంత్రి నిర్దేశించారు. ప్రస్తుతం ఉన్నవాటిని ఎలక్ట్రికల్ బస్సులుగా మారిస్తే నిర్వహణా వ్యయం తగ్గుతుందని... అలాగే ఇందుకు అవసరమయ్యే విద్యుత్‌ను సొంతంగా ఉత్పత్తి చేసుకోవాలని సూచించారు. రాష్ట్రంలోని అన్ని ఆర్టీసీ డిపోల్లోనూ చార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసే అంశంపైనా అధ్యయనం చేయాలని సీఎం స్పష్టం చేశారు

## బంగ్లాదేశ్‌లో పాఠశాలపై కూలిన యుద్ధ విమానం..

మొదటిపేజీ తరువాయి

సాధారణ శిక్షణ విధుల్లో ఉండగా ఈ ప్రమాదం జరిగింది. టీవీ ఫుటేజ్, ఆన్‌లైన్‌లో షేర్ చేయబడిన వీడియోలలో ప్రమాద స్థలం వద్ద మంటలు, పొగ దట్టంగా వెలువడుతూ కనిపించాయి. అత్యవసర సిబ్బంది మంటలను ఆర్పడానికి ప్రయత్నించారు. ఓ వీడియోలో శిథిలాల కింద కూరుకుపోయిన విమాన ఇంజిన్ దృశ్యం భీతావహంగా ఉంది. దూరం నుంచి తీసిన మరో వీడియోలో మండుతున్న శిథిలాల వద్దకు ప్రజలు గుమిగూడటం, ఒక అంతస్తు పాఠశాల భవనం మంటల్లో కాలిపోవడం కనిపించింది మరో వీడియోలో, గాయపడిన ఓ వ్యక్తి మసి, శిథిలాల మధ్య నుంచి చిరిగిన దుస్తులతో అక్కడి నుండి దూరంగా వెళుతూ కనిపించాడు.

## మిథున్ రెడ్డి మాస్టర్ మైండ్ అయితే... ప్రధాన లబ్ధిదారుడు జగనే: యనమల

### ఏపీ లిక్కర్ స్కాంలో మిథున్ రెడ్డి అరెస్ట్
### రూ.3,500 కోట్లు దోచుకున్నారన్న యనమల
### రికవరీ చట్టం అమలు చేయాలని సూచన

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ఏపీ లిక్కర్ స్కాంలో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి అరెస్టయిన నేపథ్యంలో టీడీపీ సీనియర్ నేత యనమల రామకృష్ణుడు స్పందించారు. ఈ లిక్కర్ స్కాంలో జగన్ రూ.3,500 కోట్లు దోచుకున్నాడని ఆరోపించారు. ఈ స్కాంలో మిథున్ రెడ్డి మాస్టర్ మైండ్ అయితే... జగన్ ప్రధాన లబ్ధిదారుడు అని యనమల స్పష్టం చేశారు. లిక్కర్ స్కాంలో దోచుకున్న సొమ్మును రాబట్టేందుకు రికవరీ చట్టాన్ని అమలు చేయాలని, లేదా మరో చట్టం తీసుకురావాలని అన్నారు. లిక్కర్ స్కాం కేసును కక్షపూరిత కేసు అని వైసీపీ నేతలు అంటున్నారని, నేరం నుంచి తప్పించుకునేందుకు వారు అలా అంటున్నారని విమర్శించారు. కుంభకోణాలకు పాల్పడిన వారిని ప్రజాకోర్టులోకి తీసుకురావాలని అన్నారు.

## సిగ్గు పడాల్సింది ప్రజాలా.. అధికారులా..?

మొదటిపేజీ తరువాయి

అలా ఎందుకు అనాల్సి వస్తోందని అంటే జరుగుతున్న అన్యాయం,యథేచ్ఛగా చేస్తున్న అధికారుల తప్పిదాలు చూస్తే సిగ్గు పడాల్సింది ప్రజలే అధికారుల కాదన్నది అర్థమవుతుంది. కేవలం వారి అక్రమ సంపాదన కోసం ఎన్ని అక్రమ కట్టడాలైన దగ్గరుండి కట్టించే అధికార యంత్రాంగం మధ్య బెజవాడ కార్పొరేషన్ ప్రజలు బ్రతుకుతున్నారంటే ఈ కార్పొరేషన్ అధికారులు ఎంత దిగజారి పోయారో అర్థం చేసుకోవచ్చు. బెజవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 40 వ డివిజన్ లో ఓ చిన్న సందులో పసందయిన పెద్ద భవనం నిర్మాణం జరుగుతూ ఉంది. ఆసలే అతి చిన్న గొంది ఆపై ఐదంస్తుల మేడ అమేడకు అనుమతులు అంతంత మాత్రమే అయినా ఆ కట్టడం వైపు కన్నెత్తి చూసే నాధుడు కరువయ్యారు.<

ఇక ఆ నిర్మాణానికి అనుమతులు ఉన్నాయా లేదా అన్నది ఒక విధమైతే ఆ నిర్మాణం గురించి వాట్సప్ గ్రూప్ లలో హాల్ చేయాగానే ఆ నిర్మాణం ను పర్యవేక్షణ చేయాల్సిన అధికారి ప్రదీప్ ఆఘమేఘాల మీద ఆ నిర్మాణ దారుడితో ఫోన్ లు చేయించి ఆ సమాచారాన్ని డిలీట్ చేయాలని ఒత్తిడి చేయడం జరుగుతోంది. ఆ వెంటనే హాల్లో బ్రదర్ నేను ఫలనా అని కూటమి నేత ఫోన్ చేయడం పరిపాటిగా మారుతుంది. ఏ ఎందుకని అంత ఉలికి పాటు పడుతున్నాడో ఆ బిఎల్ ఓ ప్రదీప్ అర్థం కాని పరిస్థితి. నిజంగానే ప్రదీప్ అనే అధికారి అంత ఆత్రుత పడుతున్నాడా లేక ఆ అధికారి పేరు చెప్పి ఈ అక్రమ నిర్మాణ దారులే హడావిడి చేస్తున్నారా అంటే అదొక వైచిత్రి. ప్రజల పన్నులతో జీతాలు తింటూ ప్రజలకు ఉపయోగ పడే విదంగా కడుతున్న అక్రమ కట్టడాలను సరిచేసి పన్నులు కట్టించి కార్పొరేషన్ ను బాగుచేయాల్సిన అధికారులు తమ బ్యాగుల్లో కట్టలు నింపుకుని ఎన్ని అక్రమ కట్టడాలు కడితే అన్ని కట్టలు వస్తాయని కక్కుర్తి పడే ఇలాంటి కార్పొరేషన్ అధికారుల తీరుతో కార్పొరేషన్ ఖజానా కు చిల్లు బడి చిన్నాభిన్నం అవ్వడం కాక ఇంకేముంటదని ఆనాల్సిన దౌర్భాగ్య స్థితిలో ఉండటం ఈ కార్పొరేషన్ ప్రజలు చేసుకున్న దురదృష్టం గా భావించాలి. పేద వాడు ఓ చిన్న కొంప వేస్తే ఆఘమేఘాల మీద ఆక్రమని కూల్చే ఈ అధికారులకు ఇంత పెద్ద కట్టడం లో అక్రమాలు కనిపించక పోవడం విడ్డురంగా ఉంది.కూటమి నాయకులు ఫ్లోర్ బాబులైతే ఎన్ని ఫ్లోర్ లు వేసినా పొరపాటు కాకుండా పోతుందా ఏమిటో మరి ఈ కక్కుర్తి అధికారులే సమాధానం చెప్పాలి. వీరి కొంపలు బాగు కోసం ఇంకెన్ని అక్రమ కట్టడాలు కట్టిస్తారో అర్థం కాని పరిస్థితి 40 వ డివిజన్ లో చోటు చేసుకుంది. సరిగా ఉన్నాయా లేదా చూడాల్సిన సిటీ ప్లానర్ తన సంచి నిండిందా లేదా అన్నది చుడుకోవడానికే సమయం సరిపోలేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇక ఇలాంటి పరిస్థితుల్లో ఈ అక్రమ కట్టడాలను ఆపేవారు ఎవరన్నది ప్రశ్నర్థకంగా ఉంది.

## పార్లమెంట్‌లో మాట్లాడే అవకాశం ఇవ్వట్లేదు

మొదటిపేజీ తరువాయి

కానీ ప్రతిపక్ష నాయకుడినైన నన్ను, ఇతర సభ్యులను మాట్లాడేందుకు అనుమతి ఇవ్వలేదు. ఇదో కొత్త తరహా విధానం. ప్రభుత్వం తరఫున ఉన్న వాళ్లను మాట్లాడేం దుకు అనుమతిచ్చినపుడు మాకు కూడా అవకాశం ఇవ్వడం సంప్రదాయం' అని రాహుల్ గాంధీ అన్నారు. అంతకు ముందు లోక్‌సభలో కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, ఏ అంశమైనా చర్చించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా పార్లమెంటు సమావేశాల్లో ప్రస్తావించాల్సిన ఎనిమిది కీలక అంశాల గురించి కాంగ్రెస్, ఇండియా కూటమి లోని ఇతర పార్టీలు గుర్తించాయి. వీటిలో పహల్గాం, బిహార్ ఓటర్ల జాబితాలతో సహా ఇతర అంశాలను లేవనెత్తాయి. సమావేశం జరుగుతుండగా తమ డిమాండ్లపై ప్రతిపక్ష పార్టీలు నినాదాలు చేయడంతో సభను కొద్దిసేపు వాయిదా వేశారు. మరోవైపు ఆపరేషన్ సిందూర్‌పై చర్చలకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు చేసిన వ్యాఖ్యలను ప్రియాంక గాంధీ ప్రస్తావించారు. చర్చలకు సిద్ధంగా ఉన్నప్పుడు ప్రతిపక్షాలకు మాట్లాడే అవకాశం ఇవ్వాలని ఆమె అన్నారు.

ప్రతి ఒక్కరూ సభ నియమ నిబంధనలను పాటించాలి: ధర్మేంద్ర ప్రధాన్ కేంద్రమంత్రి

పార్లమెంట్‌కు సంబంధించి ప్రత్యేక నియమ, నిబంధనలు ఉన్నాయని కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అన్నారు. పార్లమెంట్‌ను 'వ్యక్తిగత డ్రాయింగ్ రూమ్'గా పరిగణించవద్దని విమర్శించారు. ప్రతి ఒక్కరూ సభ నియమనిబంధనలను పాటించాలని మంత్రి పేర్కొన్నారు.

రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలు చర్చల నుంచి పారిపోతున్నారని ఆయన ఆరోపించారు. పాకిస్థాన్‌కు మద్దతు ఇవ్వడంలో వారు ఆసక్తి చూపుతున్నారని పేర్కొన్నారు. అందుకే పార్లమెంట్‌లో బాధ్యతాయుతంగా మాట్లాడటానికి వారు ఇష్టపడడంలేదని ఆయన తెలిపారు. మధ్యాహ్నం 02:30 గంటలకు బిజినెస్ అడ్వైజరీ కమిటీ సమావేశం జరగుతుందని మరో కేంద్రమంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. కానీ వర్షాకాల సమావేశాల్లో మొదటి రోజే విపక్షాలు నిరసనలు తెలపడం సరికాదని మంత్రి అన్నారు.

## ఈడీపై సుప్రీంకోర్టు ఆగ్రహం

న్యూఢిల్లీ:సూర్ అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ (ముడా) భూముల అక్రమ కేటాయింపుల కేసులో దాఖలైన పిటిషన్ ను సుప్రీంకోర్టు సోమవారం తోసిపుచ్చింది. ఈ కేసుకు సంబంధించి కర్ణాటక హైకోర్టు తీర్పును ఈడీ సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. ఈ పిటిషన్ ను పరిశీలించిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కె.వినోద్ చంద్రన్ ల ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. భూముల అక్రమ కేటాయింపుల వ్యవహారంలో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య భార్య బీఎం పార్వతి, రాష్ట్ర మంత్రి సురేశ్ లకు జారీ చేసిన సమన్లను హైకోర్టు కొట్టివేసిందని ఈడీ గుర్తుచేసింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ ఈడీ దాఖలు చేసిన పిటిషన్ ను పరిశీలిస్తూ.. ఈ వ్యవహారంలో ఈడీ రాజకీయ పోరాటం చేస్తోందని సుప్రీం ధర్మాసనం విమర్శించింది.

ఇది ముమ్మా టికీ అధికార దుర్వినియోగం కిందకే వస్తుందని వ్యాఖ్యా నించింది. పిటిషన్ పరిగణనలోకి తీసుకోవడంలేదని స్పష్టం చేసింది. ఈడీని రాజకీయ పోరాటాలకు ఎందుకు ఉపయోగిస్తున్నారంటూ న్యాయవాదిని ప్రశ్నించింది. ఈ కేసు విచారణ కు స్వీకరించడంపై సీజేఐ బెంచ్ అయిష్టత వ్యక్తం చేసింది.



## సామాజిక సేవ పురస్కారం అందుకున్న షేక్ హిమావలి

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ

ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ నిత్యం ప్రజల కోసం పనిచేస్తున్న రాష్ట్ర ఫకీర్ ముస్లిం సంఘ్ అధ్యక్షులు షేక్ హిమావలి రూతిక ఫౌండేషన్ వారు గురునానక్ కాలనీ లో గల మినీ ఫంక్షన్ హాల్ నందు సామాజిక సేవ పురస్కారం అవార్డు ను అందించారు. ఫకీర్ ముస్లిం రాష్ట్ర అధ్యక్షునిగా అనేక సేవలందిస్తూ ముస్లింల సంక్షేమానికి పాటుపడుతున్న షేక్ హిమావలి రాష్ట్రం నాలుమూలల విచ్చేసిన పలువురు అభినందించారు.

## ప్రపంచ జనాభా దినోత్సవం 2025 పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ...

ప్రజభూమి ఏలూరు ప్రతినిధి.




జిల్లా కలెక్టరేటు గోదావరి సమావేశ మందిరంలో సోమవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవం 2025 పోస్టర్లను జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ఆవిష్కరించార. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ ప్రణాళికా బద్ధమైన మాతృత్వం కోసం గర్భధారణల మధ్య ఆరోగ్యకరమైన సమయం మరియు అంతరం చాలా అవసరం అని అన్నారు. గర్భధారణ మధ్య ఆరోగ్యకరమైన సమయాన్ని పాటించి నట్లయితే ఆరోగ్యకరమైన బిడ్డలకు జన్మనిచ్చుటకు అవకాశం కలుగుతుందని ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాలని జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి కోరారు. తల్లి కావడానికి సరైన వయసు శారీరకంగా మరియు మానసికంగా ఆరోగ్యంగా ఉండుటకు వివాహ వయస్సును ఆడవారికి 21 సంవత్సరాలు మగవారికి 25 సంవత్సరాలు పాటించాలన్నారు. గర్భిణీల ఆరోగ్య పరిస్థితిపై ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహించాలని, పోషకాహారం, ఆస్పత్రి ప్రసవాలు, నవజాత శిశు సంరక్షణ, తల్లిపాలు అనుబంధ ఆహారం వంటి వాటి ఆవశ్యకతను తల్లులకు తెలియజేసి మాతృ, శిశు మరణాలు అరికట్టడానికి ఆరోగ్య సిబ్బంది పనిచేయాలన్నారు.కార్యక్రమంలో జిల్లా జాయింటు కలెక్టరు పి.ధాత్రిరెడ్డి,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.పి.జె. అమృత, డిసి హెచ్ ఎస్ డా.పాల్ సతీష్, ఎన్టీఆర్ వైద్యసేవ కో–ఆర్డినేటరు డా.రాజీవ్, యస్ వో యన్.ఆనంద్ కుమార్, ఏయస్ వో యం.కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

## జోరు వానలో సైతం హోరెత్తిస్తున్న దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి.



"సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం" –అశేష అభిమానం చూపిస్తూ జోరు వానలో సైతం తరలివస్తున్న గ్రామస్తులు.దెందులూరు మండలం లోని సీతంపేట ఉంగ్రాజవరం దోసపాడు గ్రామాల్లో సోమవారం సాయంత్రం దెందులూరు ఎమ్మెల్యే సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఆయా గ్రామాల్లో పర్యటిస్తూ ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు రాష్ట్రంలో కూటమీ ప్రభుత్వం అందిస్తున్న సుపరిపాలనను వివరిస్తూ కరపత్రాలను అందించారు.అయితే వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో భారీ వర్షాలు కురుస్తున్న కూడా, తరగని అశేష అభిమానంతో తరలివస్తున్న గ్రామస్తుల అభిమానాన్ని చూసి కార్యక్రమాన్ని నిరవధికంగా కొనసాగిస్తున్న దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్

## దళిత నాయకులను అడ్డుకోవడం తగదు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



మడకశిర ప్రాంత పర్యటనకు వచ్చిన రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనితకు దళితుల సమస్యలపై విన్నవించేందుకు వెళుతున్న దళిత నాయకులను అడ్డుకోవడం తగదని ఆయా సంఘాల నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. హోంమంత్రి వంగలపూడి అనితకు దళితుల సమస్యలపై వినతిపత్రం అందజేసేందుకు వెళుతున్న దళిత నాయకులను స్థానిక పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా దళిత నాయకులు పోలీసుల చర్యలను ఖండించారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో దళితులపైన జరుగుతున్న దాడులను ఖండించాలని దళిత సంఘాలను అరెస్టు చేయడం హేయమైన చర్యగా పేర్కొన్నారు. అదేవిధంగా ఏడుగుర్రాలపల్లి లో 9వ తరగతి చదువుతున్న బాలికపై అత్యాచారం చేసిన దుండగులను అరెస్టు చేయాలని మంత్రికి వినతి పత్రం ఇవ్వబోతుంటే అక్రమంగా పోలీసులు పెనుకొండ పోలీసు స్టేషన్ లో అరెస్టు చేయడం హేయమైన చర్యని, దళితుల హక్కులను కాలరాస్తుంటే మా ఆవేదనను మంత్రికి తెలియజేయడానికి వెళ్తే అడ్డుకోవడం రాష్ట్ర ప్రభుత్వానికి సిగ్గు చేటని విమర్శించారు. ఈ కార్యక్తమంలో ఎం.ఎస్.ఎఫ్ జిల్లా అధ్యక్షులు రవికుమార్, ఎస్సీ, ఎస్టీ సాకే హరి, దళిత సమాఖ్య నారాయణ, జైభీమ్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా కార్యదర్శిగా డోలా రాజారెడ్డి ఎంపిక

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



శ్రీ సత్య సాయి జిల్లా బిజెపి జిల్లా కార్యదర్శిగా డోలా రాజారెడ్డి ని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ అధికారికంగా ప్రకటించారు.ఈ సందర్భంగా డోలా రాజారెడ్డి మాట్లాడుతూ, అనతి కాలంలోనే నా సేవలను బిజెపి పార్టీ గుర్తించి జిల్లా కార్యదర్శిగా ఎంపిక చేయడం నాకు ఎంతో సంతోషంగా ఉందని,ఈ పదవి మరింత బాధ్యతను పెంచిందని వారు తెలిపారు.జిల్లాలో బిజెపి పార్టీ అభివృద్ధికి తాను అనునిత్యం కృషి చేస్తానని తెలిపారు. నాయకులకు, కార్యకర్తలకు నిత్యం అండదండలుగా ఉంటూ,వారి కష్టాలను తన కష్టాలుగా భావించి వారికి చేదోడు వాదోడుగా ఉంటానని తెలిపారు.జిల్లా కార్యదర్శి పదవిని అప్పగించిన జిల్లా అధ్యక్షులు శేఖర్ కు మాజీ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులకు బిజెపి సీనియర్ నాయకులకు,శ్రీ సత్య సాయి జిల్లాలో ఉన్నటువంటి భారతీయ జనతా పార్టీ సీనియర్ జూనియర్ నాయకులకు పేరుపేరునా వారు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

## శ్రీ సత్యసాయి జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శిగా సాకే ఓబులేసు నియామకం

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



భారతీయ జనతా పార్టీ సత్యసాయి జిల్లా నూతన జిల్లా కమిటీని పార్టీ జిల్లా అధ్యక్షులు జి.యం. శేఖర్ అధికారికంగా ప్రకటించారు.ఈ సందర్భంగా ధర్మవరం పట్టణానికి చెందిన సీనియర్ బిజెపి నాయకుడు సాకే ఓబులేసు సత్యసాయి జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు.ఈ నియామకాన్ని పురస్కరించుకొని ధర్మవరం లోని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ కార్యాలయంలో సాకే ఓబులేసును బిజెపి నాయకులు, కార్యకర్తలు నడుమ పూలమాలలతో, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ధర్మవరం బీజేపీ నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ హరీష్ బాబు మాట్లాడుతూ,సాకే ఓబులేసు విద్యార్థి పరిషత్ నుంచే రాజకీయ ప్రస్థానం ప్రారంభించి, పార్టీలో అనేక కీలక పదవులు నిర్వర్తిస్తూ నిరంతరంగా పార్టీ అభివృద్ధికి శ్రమిస్తున్నారు అని తెలిపారు.ఏబీవీపీ పట్టణ కార్యదర్శిగా, ఏబీవీపీ భాగ్ ప్రముఖ్‌గా,రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా,కో కన్వీనర్‌గా బాధ్యతలు నిర్వహించడం జరిగిందన్నారు. 2014 నుండి బీజేపీలో ఉమ్మడి అనంతపురం యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా, అనంతపురం జిల్లా సోషల్ మీడియా కన్వీనర్‌గా, హిందూపురం పార్లమెంట్ బీజేపీ ప్రధాన కార్యదర్శిగా, రాప్తాడు అసెంబ్లీ ఇంచార్జ్‌గా, సత్యసాయి జిల్లా ఉపాధ్యక్షుడిగా సేవలందించారు అని తెలిపారు. ఇప్పుడాయన ప్రధాన కార్యదర్శిగా నియమించబడడం కార్యకర్తలకు ఆదర్శంగా నిలవడం జరిగిందన్నారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ నేతృత్వంలో,జిల్లా అధ్యక్షుడు జి.యం.శేఖర్ మార్గదర్శనంలో ఓబులేసు పార్టీ పటిష్టత కోసం మరింత శ్రద్ధగా పనిచేస్తారని ధర్మవరం బీజేపీ తరపున హరీష్ బాబు శుభాకాంక్షలు తెలియజేశారు.

## జాతీయజెండాలో చక్రం ప్రత్యేకత


### నేడు జాతీయ పతాకంలో చేర్చిన రోజు

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ

నీలిరంగు అశోక చక్రం, భారత జాతీయ జెండాలో కేంద్ర అంశం. జులై 22, 1947లో జరిగిన రాజ్యాంగ సభ సమావేశంలో దీనిని త్రివర్ణ పతాకంలోని తెల్లటిపట్టిలో చేర్చారు. ఈ డిజైన్ గతంలో జెండాపై ఉన్న రాట్నం (చర్ఖా) స్థానంలో వచ్చింది. అశోక చక్రం అనేది సారనాథ్ సింహ రాజధానిపై కనిపించే 'చట్ట చక్రం' యొక్క ప్రాతినిధ్యం. ఇది క్రీస్తుపూర్వం 3వ శతాబ్దపు మౌర్య చక్రవర్తి అశోకుడు కాలం నాటిది. చక్రం ప్రత్యేకత : నిజానికి అశోక చక్రం అసలు పేరు ధర్మ చక్రం బౌద్ధమతానికి సంబంధించింది. అశోకుడు తన రాజ్యంలో సారనాథ్ పిల్లర్, సాంచి పిల్లర్, రాంపూర్వ పిల్లర్ వంటి అనేక స్థంబాలను అభివృద్ధి చేశాడు. సారనాథ్ పిల్లర్‌లో అతని ధర్మంచక్రం అభివఅద్ధి చెందింది. జాతీయ చిహ్నంగా అశోకుడు చక్రం సారనాథ్ స్తంభం నుండి తీసుకోబడింది. ప్రతికవాదం : అశోకచక్రం జీవితాన్ని కదలిక, పురోగతిలో సూచిస్తుంది, భారతదేశం స్తబ్ధగా ఉండకూడదు, ముందుకు సాగాలని నొక్కి చెబుతుంది.అగస్టు 15 స్వాతంత్ర దినోత్సవం చరిత్ర ప్రాముఖ్యత. జూలై 4, 1947న బ్రిటిష్ హౌస్ ఆఫ్ కలోనియల్స్ భారత స్వాతంత్ర్యం విల్లును ప్రవేశపెట్టారు. 200 సంవత్సరాల తర్వాత బ్రిటీష్ అధిపత్యం ఆగస్టు 15, 1947న ముగిసింది. జూలై 18, 1947న భారత స్వాతంత్ర్య చట్టాన్ని అమలులోకి తెచ్చారు. ఈ చట్టం చాలా కాలం వరకు చురుకుగా ఉన్న భారత స్వాతంత్ర్య ఉద్యమానికి కారణం అనేక సంవత్సరాల ఉద్యమాలు, పోరాటాలు, అనంఖ్యాక యోధులు త్యాగాల తర్వాత భారతదేశం చివరకు స్వేచ్ఛను పొందింది. స్వాతంత్ర్య దినోత్సవాన్ని దేశంలో జాతీయ సెలవుదినంగా జరుపుకుంటాం. ముఖ్యంగా ఈ రోజు విముక్తి ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లడానికి బ్రిటీష్ అధిపత్యం నుండి మన స్వాతంత్ర్యం పొందేందుకు మన యోధులు చేసిన అనేక త్యాగాలను గుర్తుచేస్తుంది.మన జాతీయ జెండా రంగులు గొప్ప ప్రాముఖ్యతను లోతైన అర్థాన్ని కలిగి ఉన్నాయి. తొలిసారిగా జెండాను ఖాదీతో తయారుచేశారు. దీనిని జాతీయవాదం స్వేచ్ఛకు చిహ్నంగా దేశీయంగా వడికిన భారతీయ పత్తిజెండాలో, కుంకుమ పువ్వు పై భాగం ధైర్యం, త్యాగం త్యాగస్ఫూర్తికి చిహ్నం, ఇది దేశం సంక్షేమం కోసం త్యాగం చేయడానికి దేశం యొక్క సంసిద్ధతను భారత ప్రజల ఉత్సాహం, చైతన్యాన్ని సూచిస్తుంది.మధ్యచార అయిన తెలుపు రంగు స్వచ్ఛత, శాంతి, సత్యాన్ని సూచిస్తుంది. భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించిన మహా త్మాగాంధీ సూచించిన సత్యం, అహింస పట్ల భారతదేశం నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. అకుపచ్చ, దిగువ చార



సంతానోత్పత్తి పెరుగుదల శూభాన్ని సూచిస్తుంది. ఇది భూమి పచ్చదనాన్ని భారతదేశ వ్యవసాయ వాసత్వాన్ని సూచిస్తుంది. మధ్యలో ఉన్న అశోక చక్రం పూరా తన భారతీయ చక్రవర్తి అయిన అశోకుడి సారనాథ్ సింహ రాజధాని నుండి వచ్చిన ధర్మచక్రం చిత్రణ. ఇది 24 వఅత్తాలను కలిగి ఉంటుంది. దీని అర్థం సత్యం, ధర్మం, పురోగతి, నిరంతరం అన్వేషణను సూచిస్తుంది. అశోక చక్రం చలనం యొక్క ఆలోచనను కూడా కల్గిస్తూ ఉంటుంది. ఇది భారతదేశం ఒక దేశంగా ముందుకు సాగాలనే కోరికను సూచిస్తుంది.రూపకల్పన: ఈ చక్రం నీలిరంగులో ఉంటుంది. 24 చువ్వలను కలిగి వుంటుంది. ప్రతి ఒక్కటి ఒక ధర్మం లేదా సూత్రాన్ని సూచిస్తుంది. ఆకుల చువ ్వలతో ముడిపడి ఉన్న కొన్ని సద్గుణాలు: పవిత్రత, ఆరోగ్యం, శాంతి, త్యాగం, నైతికత, సేవ, క్షమ, ప్రేమ, స్నేహం, సౌభ్రాతఅత్వం, సంస్థ, సంక్షేమం, శ్రేయస్సు, పరిశ్రమ, భద్రత, అవగాహన, సమానత్వం అర్థం, విధానం, న్యాయం, సహకారం, విధులు, హక్కులు,దత్తత: రాజ్యాంగ సభ జూలై 22, 1947న ఈ డిజైన్‌ను అధికారికంగా అమోదించింది. ఇది ఆగస్టు 15, 1947న భారత యూనియన్ యొక్క జెండాగా మారింది.చరఖా స్థానంలోమహాత్మా గాంధీ స్వావలంబన స్వయం సమఅద్ధి ఆదర్శాలతో ముడిపడి ఉన్న "చర్ఖా" లేదా రాట్నం స్థానంలో అశోక చక్రం వచ్చింది.చారిత్రక సందర్భం:అశోక చక్రం మౌర్య సామ్రాజ్య చిహ్నమైన సారనాథ్ సింహ రాజధానికి ప్రత్యేక్ష సూచన, ఇది భారతదేశం యొక్క ప్రాచీన వారసత్వం దాని ఆధునిక ఆకాంక్షలను సూచిస్తుంది.జెండాలో అశోక చక్రాన్ని ఎవరు చేర్చారు?సురయ్య తాఅద్ధి (1919 –1978) ఒక భారతీయ కళాకారుడు, 1931 భారత కాంగ్రెస్ జెండాపై ఉన్న చరఖా స్థానంలో అశోక సింహ రాజధాని నుండి అశోక చక్రాన్ని జోడించడం ద్వారా ప్రస్తుత భారత జాతీయ జెండాను సఅష్టించడంలో సహాయం చేశారు.భారత జెండాలో అశోక చక్రాన్ని ఎవరు సూచించారు.మహాత్మాగాంధీ పింగళి వెంకయ్యను ఎరువు ఆకుపచ్చ బ్యానర్‌పై జెండాను రూపొందించమని నియమించారు. రాట్నం యొక్క ఆలోచనను లాలా హన్స్‌రాజ్ ముందుకు తెచ్చారు. అశోకుడి అనేక శాసనాలలో కనిపించే రాట్నంను అశోక చక్రం అని పిలుస్తారు .నేడు జాతీయ జెండాలో అశోక చక్రంను పెట్టాలని రాజ్యాంగ సభలు అమోదించిన రోజు.



రచయిత :( టి.వి. ఆర్) రమణ టి. వి

## అభివృద్ధిలో రాజీ లేదు - అవినీతిని క్షమించేది లేదు: జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తా

### విలేకరుల సమావేశంలో మీట్ ది ప్రెస్ లో మంత్రి సుభాష్

ప్రజాభూమి,రామచంద్రపురం.

జర్నలిస్టుల సంక్షేమానికి, వారి ఆరోగ్య పరిరక్షణకు కృషి చేస్తానని, వారికి ప్రభుత్వ పరంగా రావాల్సిన రాయితీలు అందేలా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. జర్నలిస్టులతో మీట్ ది ప్రెస్ కార్యక్రమం నిర్వహించిన మంత్రి సుభాష్ జర్నలిస్టులతో పలు అంశాలు, సమస్యలపై ముచ్చటించారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలుతో పాటు, నియోజకవర్గం అభివృద్ధికి అవసరమైన చర్యలుపై అడిగి తెలుసుకున్నారు. సమాజంలో ఫోర్త్ ఎస్టేట్ గా మీడియా తమ వంతు పాత్ర పోషిస్తుందని అన్నారు. జర్నలిస్టులుసమాజ హితం కోసం చేస్తున్న కలం సేవలకు తన ప్రోత్సహం ఎప్పుడు ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. రామచంద్రపురం నియోజవర్గంలో ఎన్నడూ లేని విధంగా పలు సేవా



కార్యక్రమాలు అందిస్తూ కష్టాలలో ఉన్న వారిని ఆదుకుంటూ విద్యా, వైద్యం, ఉపాధి కల్పిస్తూ తనదైన శైలిలో నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేస్తున్న రాష్ట్ర మంత్రి సుభాష్ ప్రభుత్వ, సామాజిక సేవా కార్యక్రమాలను ఈ సందర్భంగా జర్నలిస్టులు లేవనెత్తారు. ఈ సందర్భంగా కొన్ని ప్రశ్నలకు మంత్రి సుభాష్ సమాధానమిస్తూ అభివృద్ధి విషయంలో రాజీ పడే ప్రసక్తి లేదని, అలాగే అవినీతి చేసే అధికారులను ఉపేక్షించబమన్నారు. టీటీడీ కల్యాణ మండపం నిర్మాణం, జొన్నాడ టు యానం పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి, ఏటిగట్లు పటిష్టత, ఏరియా ఆసుపత్రి సిటీ స్కాన్ విషయంలో వచ్చే ఆరోపణలు, వృద్ధులకు ఆశ్రమం, హృదయ సంబంధ రోగుల కోసం ఒక ప్రత్యేక ఆసుపత్రి నిర్మాణం, రోడ్డు బ్రిడ్జిల నిర్మాణం తదితర అంశాలపై చర్చించారు. అలాగే ఆర్థిక సమస్యలతో సతమతమవుతూ భారంగా జీవనం సాగిస్తున్న జర్నలిస్టుల సమస్యలను గుర్తించి వారికి ప్రభుత్వపరంగా రావాల్సిన రాయితీల కోసం కృషి చేస్తానన్నారు. సమాజంలో గౌరవంగా జీవించేందుకు ఇళ్ల స్థలాలుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అలాగే జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థల్లో ఫీజు రాయితీ వచ్చేలా కృషి చేస్తానన్నారు. అనంతరం నియోజకవర్గం నుంచి ఏ పి యు డబ్ల్యు జె, ఏ పీఎమ్ ఎఫ్ , యూనియన్ల నుండి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో నూతనంగా పదవులు పొందిన పలువురు విలేకరులను మంత్రి సుభాష్, ఆయన తండ్రి సత్యం, ద్రాక్షారామ మార్కెట్ కమిటీ చైర్మన్గా ఎంపికైన,అక్కల రిష్వంత్ రాయ్, కంచుమర్తి బాబురావు తదితరుల సమక్షంలో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన పలువురు విలేకరులు హాజరయ్యారు.

## మంజేరులో సీనియర్ జనసేన నేతపై దాడి: జలజీవన్ మిషన్ పనులుపై ప్రశ్నించినందుకే ఘటన.

**ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదంటున్న బాధితుడు.**
**తనకు ప్రాణహాని ఉందంటూ బాధితుడు చంద్రశేఖరరావు ఆవేదన.**
**పవన్ సిద్ధాంతాలు పాటించిన వారికి కూటమిలో ఎదురీతే.**
**స్వపక్షంలోనే ఎదురు దాడి.**
**మంజేరులో ఆలస్యంగా వెలుగు చూసిన సంఘఘటన.**

ప్రజాభూమి, కాజులూరు:

జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలతో పార్టీలో చేరి సమాజ సేవ కోసం పాటుపడుతున్న వ్యక్తులకు కూటమి ప్రభుత్వంలో అవమానాలు ఎదుర్కొంటూ ఎదురీత తప్పడం లేదు. ఇందుకు తాజాగా కాజులూరు మండలం మంజేరు గ్రామంలో సీనియర్ జనసేన నేత గండి వెంకట కుమార్ చంద్రశేఖర రావుపై గ్రామంలో పలువురు వారం రోజుల క్రితం జరిగిన దాడి ఆలస్యంగా వెలుగు చూసింది. వివరాల్లోకి వెళితే కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన జలజీవన్ మిషన్ పనులు విషయంలో నిబంధనకు విరుద్ధంగా పనులు జరుగుతున్నాయంటూ సంబంధిత శాఖ అధికారులకు చంద్రశేఖరరావు తెలియజేయడమే దాడికి ప్రధాన కారణంగా చెప్పుకోవచ్చు. దీంతో తనపై జరిగిన దాడిని తెలియజేస్తూ చంద్రశేఖర రావు స్థానిక గొల్ల పాలెం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేసి మీడియా ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా చంద్రశేఖర రావు మాట్లాడుతూ గ్రామంలో ఇటీవల జరరుగుతున్న జలజీవన మిషన్ పనులు నేరుగాపైపు లైన్లు వేసేందుకు అవకాశం ఉన్నా అలా వేయకుండా పలుచోట్ల మలుపులు తిప్పుతూ డ్రైనేజీ ఉన్నచోట పైపులైను వేయడానికి ప్రయత్నంచేయడాన్ని ఉపక్రమించిన సందర్భంలో చంద్రశేఖరరావు డ్రైనేజీలో మురుగనీరు కిందికి చేరుకుని భవిష్యత్తులో పైపులైను ఏ కారణం చేతన దెబ్బతింటే త్రాగునీరు అస్తవ్యస్తంగా తయారయ్యే ప్రమాదం ఉందని ముందస్తుగా సంబంధిత శాఖ అధికారులకి తెలియజేయడంతో గ్రామంలో చంద్రశేఖరరావుపై కక్షగట్టి పనులు జరగకుండా ఆపుతావా అంటూ పలువురు దాడికి దిగినట్లు ఆయన స్పష్టం చేశారు.అయితే పైపులైన్ పనులను పరిశీలించేందుకు ఆర్డబ్ల్యూఎస్ జేఈ పద్మ రూప రావడంతో జేఈకి సమాచారం ఇచ్చిన చంద్రశేఖర రావు కూడా ఆ ప్రదేశానికి రావడంతో విషయం తెలుసుకున్న గ్రామానికి చెందిన పలువురు వ్యక్తులు సంఘటన ప్రదేశానికి చేరుకుని ఒక్కసారిగా చంద్రశేఖర రావు పై దాడికి దిగడంతో పరిస్థితి అదుపు తప్పింది .అక్కడే ఉన్న స్థానిక గ్రామ కార్యదర్శి శ్రీనివాసు సర్ది చెప్పేందుకు ప్రయత్నించినప్పటికీ కూడా ఒక్కసారిగా ఆయనపై విరుచుకుపడటంతో ఊహించిన పరిణామానికి చంద్రశేఖరరావు వయసు పై పడిన వ్యక్తి కావడం పైగా పేషెంట్ కావడంతో కలతచెందిన ఆయనకు హై బీపీ తారాస్థాయికి పెరగడంతో గమనించిన స్థానికులు ఆసుపత్రికి తరలించినట్టు ఆయన తెలిపారు.అనంతరం తనపై జరిగిన దాడిని తెలియజేస్తూ ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రధానంగా తాను గ్రామంలో నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న జలజీవన్ పనులుపై ప్రశ్నించినందుకే పరిస్థితి ఏర్పడిందని ఇందంకు ప్రధానంగా గ్రామానికి చెందిన జనసేన ఎంపీటీసీ గండి మణికంఠ శ్రీనివాసు ప్రొద్భలంతోనే ఈ దాడి జరిగిందని చంద్రశేఖర రావు ఫిర్యాదులో సైతం పేర్కొన్నట్లు మీడియాకు తెలియజేశారు. దీంతో తనకు ప్రాణహాని ఉందని ఆయన అన్నారు. దీనిపై జిల్లా ఉన్నతాధికారులకు సైతం ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. 67 సంవత్సరాలు వయసుగల జనసేన సీనియర్ నేత చంద్రశేఖర రావు పై దాడి జరిగిన సమయంలో స్థానిక కార్యదర్శి శ్రీనివాస్ ఆర్డబ్ల్యూఎస్ జేఈ పద్మ రూప,మండల బిజెపి అధ్యక్షులు పుణ్యమంతుల శివాజీ , పలువురు గ్రమస్తుల సాక్షిగా విచక్షణ రహితంగా దాడి జరగడాన్ని పలువురు ఈ సందర్భంగా తప్పుపట్టారు. మండలంలో జలజీవన పనుల విషయంలో పలుచోట్ల నిబంధనలకు విరుద్ధంగా పనులు జరుగుతున్నాయని బాహాటంగా చెప్పుకుంటున్న ఎదురొడ్డి నిలిచేవారు లేకపోవడంతో కాంట్రాక్టర్ అధికారులు ఇష్టరాజ్యంగా పనులు చేసుకుంటూ పోతున్నారని విమర్శలు సైతం ఎక్కడికక్కడ వినిపిస్తున్నాయి. ఇది ఇలా ఉండగా ప్రస్తుతం కూటమి ప్రభుత్వ పాల కొనసాగుతుండగా ఎవరు ఏ పార్టీలో ఉన్నారో తెలియని పరిస్థితి నెలకొందని మొదటి నుంచి పార్టీ జెండాలను తమ భుజస్కాంతలపై మోసిన సీనియర్ నేతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సీనియర్లను పక్కనపెట్టి సమయం సందర్భం బట్టి పార్టీలో చేరిన వ్యక్తులకు ప్రాదాన్యత ఇవ్వడం ఎంతవరకూ సమంజసం అని ప్రశ్నిస్తున్నారు.కాగా ఇక్కడ జరిగిన దాడి విషయంలో ఇరు వర్గాలకు చెందిన వ్యక్తులు కూటమి పార్టీకి చెందినవారు కావడం గమనార్హం.

### పనులు నిలపాలని ఎవరో చెప్పలేదు:జేఈ రూప

మంజేరులో జరుగుతున్న జలజీవన పనులు నిలిపివేయాలని అని తనకు ఎవరో చెప్పలేదని కాజులూరు మండల ఆర్డబ్ల్యూఎస్ జై పద్మ రూప స్పష్టం చేశారు . ఈ సందర్భంగా అక్కడ జరిగిన దాడిపై ఆమెను వివరణ కోరగా చంద్రశేఖర రావు తనకు విషయం చెప్పారు తప్ప పనులు ఆఫ్ చేయమని చెప్పలేదని అదే విషయాన్ని గ్రామంలో తాను వెళ్లి చెప్పడం కూడా జరిగిందని ఆమె స్పష్టం చేశారు. అలాగే మండల బిజెపి అధ్యక్షులు పుణ్యమంతుల శివాజీ మాట్లాడుతూ గ్రామంలో పైప్ లైన్లు వేయడానికే అవకాశం అవకాశం ఉన్నచోట వేయకుండా వేయకుండా మలుపులు తిప్పి వేయడంతో తాను జేఈ రూపకు ఫోన్ చేసినట్లు ఆయన పేర్కొన్నారు . అలాగే జనసేన ఎంపీటీసీ మణికంఠ శ్రీనివాసులు ఈ విషయంపై వివరణ కోరగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో త్రాగునీటి సమస్య ఏళ్ల తరబడి ఉండటంతో తాను ప్రజలకు త్వరగా త్రాగునీరు అందించాలని ఉద్దేశంతో దగ్గరుండి పనులు చేయించడంతో ఇష్టం లేని పలువురు వ్యక్తులు తమ తప్పుడు ఆరోపణ చేస్తున్నారని మణికంఠ ఈ సందర్భంగా పేర్కొన్నారు అలాగే ఆ దాడి విషయంలో తనకు ఎలాంటి సంబంధం లేదని ఆయన తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

## ‘ఉద్యోగ దిక్సూచి” ని నిరుద్యోగ యువతి, యువత సద్వినియోగం చేసుకోవాలి..
## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



భీమవరం: ప్రజాభూమి

ఈ నెల 23వ తేదీన నరసాపురం వై ఎన్ కళాశాల యందు ఉద్యోగ దిక్సూచి మెగా ప్లేస్మెంట్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. పశ్చిమగోదావరి జిల్లా యువతీ, యువకులకు ఉద్యోగ కల్పనలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ మరియు నేషనల్ కెరీర్ సర్వీస్ చే జూలై 23వ తేదీన నరసాపురం వైన్ కళాశాల లో హెచ్ ఆర్ డి సెంటర్ యందు నిర్వహించే మెగా ప్లేస్మెంట్ డ్రైవ్ లో నిరుద్యోగ యువతీ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలన్నారు. ఈ ప్లేస్మెంట్ డ్రైవ్ లో సుమారు 15 ప్రముఖ కంపెనీలు తో పాటు మరికొన్ని ఇతర కంపెనీలో ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని అన్నారు. వివిధ కంపెనీలలో 700 కు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని అన్నారు. 18 నుండి 35 సంవత్సరముల వయసు కలిగిన పురుషులు, మహిళా అభ్యర్థులు అర్హులు అన్నారు. కంపెనీల యొక్క నియమాలను అనుసరించి ఎంపిక చేస్తారని, నిరుద్యోగ యువతీ, యువకులు ఈ అవకాశము సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆసక్తి ఉన్న వారు ఈ లింక్ https://naipunyam. ap.gov.in లో రిజిస్ట్రేషన్ చేసుకుని ఇంటర్వ్యూలకు హాజరు కాగలరన్నారు. ఇతర వివరములకు ఈ క్రింది నెంబర్లను 94508 38388, 95020 24765, సంప్రదించాలని తెలిపారు.

## పోలీసు “పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం” కార్యక్రమంలో 10 అర్జీల స్వీకరణ.
## - జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి

భీమవరం ప్రజా భూమి



ప్రజా ఫిర్యాదులు పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత ఇస్తూ మరల మరల అర్జీలు పునరావృతం కాకుండా నిర్ణీత గడువులోగా చట్ట పరిధిలో శాశ్వత పరిష్కారం చూపాలని జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి , పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం నాడు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ నిర్వహించారు. వివిధ రకాల సమస్యలతో వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను ఎస్పీ స్వయంగా స్వీకరించి వారి సమస్యలను విని, సానుకూలంగా స్పందించి, వారి సమస్యలపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కారం అందిస్తామని భరోసా ఇచ్చారు.సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్లో మాట్లాడి అర్జీదారుల సమస్యలను చట్ట పరిధిలో విచారించి నిర్ణిత గడువులోగా పరిష్కారం చూపాలన్నారు. వివిధ సమస్యలతో పోలీస్ కార్యాలయాలకు వచ్చే బాధితులకు భరోసాగా పోలీస్ శాఖ ఉండాలన్నారు. అర్జీలు మరల మరల పునరావృతం కాకుండా పూర్తి స్థాయిలో విచారించి శాశ్వతంగా పరిష్కారం చూపాలని ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు. ఈరోజు నిర్వహించిన “ప్రజా సమస్యల పరిష్కార వేదిక” కార్యక్రమంలో కుటుంబ కలహాలు, సైబర్ మోసాలు, భర్త/అత్తారింటి వేధింపులు,భూ–ఆస్థి వివాదాలు, నకిలీ పత్రాలు, అధిక వడ్డీలు, ఆన్లైన్ మోసం,ప్రేమ పేరుతో మోసం, ఆస్థి తగాదాలు,ఇతర పలు సమస్యలపై మొత్తం 10 అర్జీలను ఎస్పీ స్వీకరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) వి. భీమారావు ,జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వి.పుల్లారావు డి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ దేశంశెట్టి వెంకటేశ్వరరావు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఏజన్సీ గ్రామాల్లో విష జ్వరాల వ్యాప్తిపై వైద్యాధికారులు అప్రమత్తంగా ఉండాలి
## - పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు.



ప్రజా భూమి, జీలుగుమిల్లి

ఏలూరు జిల్లా ఏజన్సీ గ్రామాల్లో వర్షాకాలం కారణంగా విష జ్వరాలు ప్రబలకుండా సంబంధిత అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సూచించారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం కాపాడడానికి పంచాయతీ అధికారులు ఎప్పటికప్పుడు శానిటేషన్ పనులు నిర్వహించాలని తెలిపారు. ఇళ్లలో దోమలు చేరకుండా ప్రతి ఒక్కరు పరిశుభ్రత పాటించాలి అని ఆయన సూచించారు.ఏవరికైనా అస్వస్థత ఉంటే, వెంటనే దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించి రక్తపరీక్షలు చేయించుకుని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే హితవు పలికారు. అలాగే ఏజన్సీ మారుమూల గ్రామాల్లో ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని వైద్యాధికారులు తరచుగా పర్యవేక్షణ చేపట్టి వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలన్నారు.ప్రభుత్వ ఆసుపత్రులలో సిబ్బంది రోగుల పట్ల నిర్లక్ష్యం చూపకుండా, సకాలంలో మెరుగైన వైద్యం అందేలా చూడాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. వైద్యం అందించడంలో నిర్లక్ష్యం చేసినవారిపై కఠిన చర్యలు తీసుకోవడానికి వెనకాడబోమని హెచ్చరించారు.

## బాబు షూరిటీ, మోసం గ్యారంటీగ్రామాల్లో ప్రజలు గుర్తిస్తున్నారు
## కన్వీనర్ విజయ రాజు

ప్రజా భూమి, కామవరపుకోట

చింతలపూడి నియోజకవర్గం కామవరపుకోట మండలం అంకాలంపాడు గ్రామపంచాయతీలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం కామవరపు కోట మండల వైసీపీ అధ్యక్షులు రాయింకుల సత్యనారాయణ ఆధ్వర్యంలో చింతలపూడి నియోజకవర్గం ఇంచార్జి విజయరాజు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

ఈ సందర్బంగా విజయరాజు మాట్లాడుతూ చంద్రబాబు నేత్రుత్వం లోని కూటమి ప్రభుత్వం అబద్దపు హామీలు తో గద్దె నెక్కి నమ్మి ఓట్లు వేసిన ప్రజల ను నిలువునా మోసం చేశారాన్నారు. అధికారం లోకి రాగానే సూపర్ సిక్స్ పథకాలు ఇస్తామని చెప్పి ఇప్పటికి 13నెలలు కావస్తున్నా ఒక్క పథకాన్ని కూడా సంపూర్ణంగా అమలు చేయలేదు అన్నారు .సంవత్సరానికి 3 ఉచిత గ్యాస్ బండలు అని చెప్పి సబ్సిడీ డబ్బులు వేయకుండా మహిళ సోదరిమణులను దగా చేశారు అని .తల్లికి వందనం పథకం లో ప్రతి విద్యార్థికి 15000 ఇస్తాము అని,అధిక కరెంట్ బిల్లులు వంటి షరతులు తో కోతలు విధించారు అన్నారు, విధ్యుత్ చార్జిల పై టారీఫ్ టాక్స్ లు వేయడం తో కరెంట్ చార్జీలు రెండింతలు పెంచి మధ్య తరగతి కుటుంబాలు నడ్డి విరిచారు.రాష్ట్రం లో పండించిన పంటలకుసరైన గిట్టుబాటు ధర లేక రైతులు ఆత్మహత్య లు చేసుకుంటున్నారు. రైతులకు నేటి వరకు డబ్బులు జమ కాలేదు. వైసీపీ అధినేత శ్రీ జగన్ మిర్చి, పొగాకు మామిడి రైతుల కోసం పోరాటం చేస్తే కానీ ప్రభుత్వం లో చలనం రాలేదు.పైగా రైతుల పక్షాన పోరాటం చేస్తున్న జగన్ పర్యటన లకు అనుమతులు ఇవ్వకుండా ఆంక్షలు వేదిస్తూ వైసీపీ నాయుకులు పై కేసులు పెడుతూ కూటమి ప్రభుత్వం వేడిస్తుంది ప్రతి సంవత్సరం రైతుల ఖాతాలలో 20000వేలు వేస్తామని ఇప్పటి వరకు రూప కూడ వేయకుండా మాయ మాటలు చెబుతుంది ఈ ప్రభుత్వం.అని ఘాటుగా విమర్శించారు.. తొలి సంతకం చేసిన డి యస్సి ఎక్కడ కానరావడం లేదు అని ఎద్దేవా చేశారు. ఆ క్రమంలోనే మద్యం కేసుతో ఎటువంటి సంబంధం లేకపోయినా మా పార్టీ ఎంపి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ని సిట్ అధికారులు అక్రమ అరెస్ట్ చేశారు. ఈ అక్రమ అరెస్ట్ ను చింతలపూడి నియోజకవర్గ వైసీపీ తీవ్రంగా ఖండిస్తుంది అని విజయరాజు తెలిపారు. ఈ ప్రభుత్వం పాలన లో ఏ ఒక్క వర్గం సంతోషం గా లేదు అన్నారు. రాష్ట్రం లోని మట్టి ఇసుక ను ఏదేచ్ఛగా దోచుకుంటున్న పచ్చ రాబందులపై మాత్రం ఎన్ని పిర్యాదులు వచ్చిన ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోకుండా రాష్ట్ర సంపద ను కాపాడవలసిన ప్రభుత్వం మొద్దు నిద్ర నటిస్తూ ఉండటం విశేషం.అక్రమ అరెస్టులతో ప్రతిపక్షాలను భయబ్రాంతులకు గురి చేసి వైసీపీ ని అణగ తొక్కలని చూస్తే ప్రజా పోరాటాలు చేసి అధికార పార్టీకి తగిన బుద్ది చెబుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రతి గడప కి తీసుకొని వెళ్లి క్యూ ఆర్ కోడ్ పై స్కాన్ చేసి చంద్రబాబు మ్యానఫెస్టో లోని హామీలు అమలు చేసే విదంగా ప్రజల్ని చైతన్య పరచాలని తెలిపారు..తెలుగుదేశం పార్టీ నుంచి నక్కా దావీదు కుటుంబం ఈ రోజు విజయరాజు సమక్షంలో పార్టీ లో చేరారు.వారిని మండల వైసీపీ పార్టీ అధ్యక్షులు రాయంకుల సత్యనారాయణ స్వాగతించారు.ఈ కార్యక్రమం లో ఏలూరు జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు కేసరి సరిత విజయభాస్కర్ రెడ్డి. ఏలూరు జిల్లా వైద్య విభాగం అధ్యక్షులు డాక్టర్ కె రామకృష్ణ , అంకాలంపాడు గ్రామపంచాయతీ సర్పంచ్ చొక్కా స్వర్ణ , కామవరపుకోట మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు తమ్మిశెట్టి గిరిజ , ఎంపీటీసీ సభ్యురాలు గోరిఖ క్రాంతి కుమారి, వీరిశెట్టి గూడెం సర్పంచ్ దేవరపల్లి రామ్మోహన్ రావు , కామవరపుకోట టౌన్ ప్రెసిడెంట్ నానాది సాగర్ అంకాలం పాడు ఉపసర్పంచ్ కేసరి శ్రీహరి రామన్నపాలెం వైసిపి సీనియర్ నాయకులు ఉప్పలపాటి మోహన్ రావు పాల్గొన్నారు.



## మానవ సేవే...... మాధవ సేవ... జిల్లాలో మార్గదర్శకుల నమోదు కార్యక్రమం వేగవంతం చేయాలి.

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

భీమవరం ప్రజా భూమి

పి4 లో భాగంగా మార్గదర్శకుల నమోదు, బంగారు కుటుంబాల అనుసంధానం అంశంపై సోమవారం జిల్లా కలెక్టరేట్ చదలవాడ నాగరాణి పీజిఆర్ఎస్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ సమాజంలో పేద, బడుగు బలహీన వర్గాల వారిని ఆర్థికంగా, సామజికంగా బలోపేతం చేసేందుకు పి4 కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభిం చిందని ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగ స్వామ్యం కావాలన్నారు. సమాజంలో సంపన్నులు (మార్గదర్శకులు) పేద, బలహీన వర్గాలవారిని (బంగారు కుటుంబం) దత్తత తీసుకొని వారికి చేయూతనిస్తే వారు ఆర్థికంగా బలోపేతం అవుతారన్నారు. సమాజం ద్వారా సంపన్నులుగా ఎదిగిన వారు పేదలను ఆదుకోవడం ద్వారా సమాజ సేవ చేసిన వారు అవుతారన్నారు. అందరం కలిసి కట్టుగా పనిచేస్తే పేదరికం లేని సమాజాన్ని తీర్చిదిద్ద డానికి ప్రభుత్వ సంకల్పం నెరవేరేలా ప్రతి ఒక్కరు భాగస్వాములై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.జిల్లాలో మార్గదర్శకులుగా నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని, జిల్లా అధికారులు అందరూ విధిగా మార్గదర్శ కులుగా నమోదు కావాలని, అదేవిధంగా డివి జనల్ స్థాయి అధికారులు కూడా గా నమోదుకు అవగాహన కల్పించాలన్నారు. ఆయా శాఖల పరిధిలో డివి జనల్, మండల స్థాయి అధికారులు తమ స్థాయి మేరకు పేద కుటుంబాలను ఆదుకోవ డానికి తప్పనిసరిగా చేర్పించాలని సూచించారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం,



కష్టాల్లో ఉన్నవారికి మంచి మాటలు, మనోధైర్యం కల్పించినా అది కూడా సమాజ సేవలో భాగమే నన్నారు. కావున, ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమం లో భాగస్వాములు కావాలన్నారు.ఈ సమా వేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, కె ఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి.శివన్నా రాయణ రెడ్డి, సిపిఓ కె.శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్ వెంకటేశ్వరరావు, డ్వామా పి.డి కేసిహెచ్ అప్పారావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

## పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితులకు న్యాయం చేయాలి: అఖిలపక్షం ఆధ్వర్యంలో ఆందోళనలు .

ప్రజాభూమి, వేలేరుపాడు

పోలవరం ప్రాజెక్టు కారణంగా సర్వం కోల్పోయి నిరాశ్రయులుగా మారే ప్రజలకు ప్రభుత్వం తగు న్యాయం చేయాలని అఖిలపక్షం ఆధ్వర్యంలో సోమవారం భారీ ర్యాలీ, నిరసన కార్యక్రమాలను చేపట్టారు. ముఖ్యంగా మండలాన్ని యూనిట్గా తీసుకొని ప్యాకేజీలు వర్తింప చేయటంతో పాటు, పునరా వాసం కల్పించాలని కోరారు. సర్వేల విషయంలో అనేక అవకతవకలు చోటుచేసుకున్నా యని, ముంపునకు గురయ్యే గ్రామాలను వదిలిపెట్టి ఇష్టానుసారంగా సర్వే నిర్వహించి, ప్యాకేజీలు అందించడం జరుగుతుందని, దీనితో ప్రతి ఏటా ముంపునకు గురయ్యే పలు గ్రామాల ప్రజలు ఆందోళనలకు గురి కావలసిన దుస్థితి నెలకొందని పేర్కొన్నారు. ఒకే గ్రామంలో ఒక బజారు ఇస్తే, రెండో వైపు ఇవ్వకపోవడం అధికారుల అలసత్వానికి అద్దం పడుతుందని ఆరోపించారు. ఇప్పటివరకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అందించిన గ్రామాల్లో సైతం ఎందరినో అనర్హులుగా పేర్కొనటం విచారకరమన్నారు. అన్ని అర్హతలు ఉన్న వారిని సైతం నాన్ రెసిడెన్స్ పేరుతో



వేధించటం ఎంతవరకు సబవని ప్రశ్నించారు. తరలించే నాటికి 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్క యువతీ, యువకులకు ప్యాకేజీ వర్తింపజేయాలని, లేకుంటే మరెన్నో ఆందోళనలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఇప్పటికైనా సక్రమంగా సర్వే నిర్వహించి గ్రామాల వారీగా అర్హుల అందరికీ అన్ని రకాల నష్టపరిహారాలు ప్యాకేజీలు అందించడంతోపాటు పునరావాసం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ విధంగా పోలవరం పరిహారాల కోసం దరఖాస్తులు వేలకొద్దీ ఇవ్వటం జరిగిందని, వీరందరికీ జిరాక్సు తీపించుకునేందుకే వేలల్లో ఖర్చు అయిందని, ఈ విధంగా సమయం సైతం ఎంతో




వృధా అయిన సంగతి గమనించాలని పేర్కొన్నారు. ఈ విధంగా ఇచ్చిన దరఖాస్తులు ఏమవుతున్నాయి? ఏ అధికారులు అన్న వీటిపై దృష్టి పెట్టిన పాపాన పోవడం లేదని ఆరోపించారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు పారదర్శకంగా సర్వేలు నిర్వహించి ,నిర్వాసితులకు న్యాయం చేయాలని లేకుంటే ప్రజా ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. అనంతరం వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని రెవెన్యూ కార్యాలయ సిబ్బందికి అందించారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు, ఎండి మున్నేర్, కారం దారయ్య, బాడిస రాము ,దర్మల రమేష్ ,మడివి దుర్గారావు ,కొల్లూరి సత్యనారాయణ (పండు), వలగాని సమ్మయ్య గౌడ్ ,ఎస్ కె ఇబ్రహీం ,సిరికొండ రామారావు, గడ్డల ముత్యాలరావు ,బంధం ప్రసాద్ ,వికె ముత్యాలు తదితరులంతా ఉన్నారు.

## ఈ రోడ్డును బాగు చేసి ప్రయాణికుల ప్రాణాలు కాపాడండి మహాప్రభు

### తడికలపూడి -జంగారెడ్డిగూడెం ప్రయాణం దీనిదిని గండం నూరేళ్లు ఆయుష్

ప్రజాభూమి, కామవరపుకోట

ఈ రోడ్డుపైన ప్రయాణం చేయాలంటే గుండెలను అరిచేతులు పెట్టుకొని ప్రయాణం సాగించాలి. ఆర్టీసీ బస్సు అయితే ఎక్కడ ఆడుతుందో ఎవరికి తెలియదు. బాటసారిలకు, వాహనదారులకు రోడ్డు పైన ఉన్న బురదతో నిత్యం అగసాట్లే.ఏలూరు జిల్లా కామవరపుకోట మండలంలోని తడికలపూడి నుంచి జంగారెడ్డిగూడెం వైపు వెళ్లే ప్రధాన రహదారులు గత 10 ఏళ్లుగా బాగా దెబ్బతిన్న స్థితిలో ఉన్నాయి. ఈ రహదారుల పరిస్థితి రోజురోజుకూ మరింత అధ్వాన్నంగా మారిపోతోంది. ఎక్కడ చూసిన గుంతలే, పగుళ్లే కనిపిస్తున్నాయి. ఫలితంగా వాహనదారులు తీవ్రమైన అసౌకర్యాన్ని ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా లారీలు, కార్లు తరచూ పాడవుతుండటంతో డ్రైవర్స్ రోడ్డుపై ప్రయాణించడానికే భయపడుతున్నారు. వాహనాలు సరిగా మలుపు తిప్పలేక ప్రమాదాల్లో పడే



పరిస్థితి ఏర్పడుతోంది. ఈ రోడ్డుపైన ప్రయాణం చేయాలంటే దీని దిన గండం నూరేళ్లు ఆయుష్షుగా ఉంది.ఇటీవల కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తవుతున్నా, ఇంకా ఈ రహదారులపై ఎటువంటి అభివృద్ధి పనులు ప్రారంభించకపోవడం పట్ల ప్రజలు తీవ్రమైన అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వం కాలంలోనే పూర్తిగా దెబ్బతిన్న ఈ రోడ్లు ఇప్పటికీ అదే దుస్థితిలో ఉండటం, నూతన ప్రభుత్వం నుంచి ప్రజలు పెట్టుకున్న ఆశలను భంగపర్చింది. వాహనదారులు, ప్రజలు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు



–తడికలపూడి–జంగారెడ్డిగూడెం రహదారిని తక్షణమే బాగు చేయాలి, పనులు వేగంగా పూర్తి చేయాలి. ఈ సమస్యపై ప్రాంత ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్ వెంటనే స్పందించి, సంబంధిత శాఖలతో కలిసి అత్యవసర చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంతపు వారు కోరుతున్నారు.“రోడ్లు బాగుచేయండి %-% ప్రాణాలు రక్షించండి” అనే నినాదంతో ప్రజలు నినాదాలు చేస్తున్న పరిస్థితి ఏర్పడింది. ఇది ఇక చిన్న సమస్య కాదు, ప్రజల సహనం నశించిపోతున్న సందర్భంలో ప్రభుత్వం ఈ విషయంపై తక్షణ చర్యలు తీసుకోవాలి.

## గ్రామాన్ని సుభిక్షంగా ఉంచాలని అమ్మవారిని కోరుకున్నారు

ప్రజా భూమి, కామవరపు కోట

ఏలూరు జిల్లా కామవరపుకోట మండలం తడికలపూడి గ్రామంలో ఈరోజు ఆషాడ మాసం సందర్భంగా శ్రీ గంగానమ్మ శ్రీ అంకాలమ్మ శ్రీ మహాలక్ష్మి అమ్మ ఆలయంలో ఈరోజు అమ్మవార్లకు భక్తులు సారే అందజేశారు. ముందుగా తడికలపూడిలో ఉన్నటువంటి అతి పురాతనమైన శ్రీ గంగా సమేత గాంగేశ్వర స్వామి ఆలయం నుండి భక్తులందరూ కూడా పురాతన శివాలయం చుట్టూ భక్తులందరూ ప్రదర్శనలు చేస్తూ అక్కడ తల మీద బోనాలు, బిందువులు ఎత్తుకొని చిన్నపిల్లలతో సహా శివాలయం నుండి తడికలపూడి మెయిన్ రోడ్డు మీదగా భక్తులందరూ కూడా అమ్మవారిని తలుచుకుంటూ బోనాలు ఎత్తుకుని భక్తు కీర్తనలు పాడుకుంటూ ఊరు చివర ఉన్న శ్రీ గంగానమ్మ అంకాలమ్మ మహాలక్ష్మి అమ్మ వార్ల ఆలయం వద్దకు వెళ్లి అమ్మవార్లకు పసుపు కుంకుమ సారే బోనాలు అర్పించడం జరిగింది. భక్తిశ్రద్ధలతో ఆలయ పూజారి పూజారిని అమ్మవార్లకు పూజలు అందించి దీప దుప నైవేద్యాలు మంగళ హారతులు అర్పించడం జరిగింది. భక్తులు తెచ్చిన పళ్ళు పరిహారం కూడా అమ్మవార్లకు నైవేద్యంగా సమర్పించారు. అనంతరం భక్తులందరూ హారతులు అందుకుని తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. ఆలయ ప్రాంతంలో భక్తులందరికీ కూడా ఆలయ





కమిటీ అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి ఆలయ కమిటీ గ్రామస్తులు పాల్గొన్నారు భక్తజనం పాల్గొన్నారు. విదెమ్మ అమ్మవారిఆలయాన్ని సందర్శించి మొక్కులు తీర్చుకున్న అనంతరం శ్రీ భూదేవి అమ్మవారికి సారేతో పాటు 108 రకాల మిఠాయిలు సమర్పించి అమ్మ వారిపై తమకుల భక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో కేతిరెడ్డి నెహ్రూ రెడ్డి రాజకుమారి దంపతులు, జిల్లా బిజెపి కార్యదర్శి చాత్రాతి ప్రసాద్, కొండపల్లి ప్రసాద్, కేతిరెడ్డి రాఘవరెడ్డి దంపతులు, కంచర్ల పాండు దంపతులు,కొప్పుల చౌదరి రెడ్డి దంపతులు, అలవాల రామిరెడ్డి దంపతులు , అలవాల చిన్నబ్బులు దంపతులు , పులగం సుబ్బారెడ్డి, కోటిరెడ్డి, వేదుల జనార్ధన రావు పతులు తదితరులు పాల్గొన్నారు.

## అందర్నీ చల్లగా చూడాలి అమ్మవారు భూదేవి అమ్మవారికి సారే సమర్పణ

ప్రజాభూమి, జీలుగుమిల్లి

అందరినీ చల్లగా చూడాలని, గ్రామం సుభిక్షంగా ఉండాలంటూమండలంలో దర్భ గూడెంలో వేంచేసి ఉన్న శ్రీ భూదేవి అమ్మవారికి ఆషాడ మాసం సందర్భంగా గ్రామ మహిళలు సారే సమర్పించారు. ఈ సందర్భంగా అమ్మవారి అర్చకులు త్రినాధమూర్తి మాట్లాడుతూ అమ్మవారిని ఆషాడ మాసం సందర్భంగా శాకాంబరీగా అలంకరించడం వల్ల ఆమె కృప అందరిపై ఉంటుందన్నారు. అమ్మవారికి సారే సమర్పణ సందర్భంగా గ్రామ మహిళలు నూతన వస్త్రాలు ధరించి మొదట గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ సీతా సమేత శ్రీరామచంద్రుని దేవాలయం, శ్రీ విదెమ్మ అమ్మవారిఆలయాన్ని సందర్శించి మొక్కులు తీర్చుకున్న అనంతరం శ్రీ భూదేవి అమ్మవారికి సారేతో పాటు 108 రకాల మిఠాయిలు సమర్పించి అమ్మ వారిపై తమకుల భక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో కేతిరెడ్డి నెహ్రూ రెడ్డి రాజకుమారి దంపతులు, జిల్లా బిజెపి కార్యదర్శి చాత్రాతి ప్రసాద్, కొండపల్లి



ప్రసాద్, కేతిరెడ్డి రాఘవరెడ్డి దంపతులు, కంచర్ల పాండు దంపతులు,కొప్పుల చౌదరి రెడ్డి దంపతులు, అలవాల రామిరెడ్డి దంపతులు , అలవాల చిన్నబ్బులు దంపతులు , పులగం సుబ్బారెడ్డి, కోటిరెడ్డి, వేదుల జనార్ధన రావు పతులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి


## సూపర్ పరిపాలన తొలి అడుగు కార్యక్రమం లో డోర్ టు డోర్ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వర్మ

ప్రజాభూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో మంగి యమ రావు పేటలో సోమవారం మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ సుపరిపాలనలో తొలి అడుగు" డోర్ టు డోర్ కార్యక్రమంలో భాగంగా పిఠాపురం టౌన్ 27వ వార్డు మంగయమ్మరావు పేటలో ఇంటింటికి వెళ్లి ప్రజలను కలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ లబ్ధిని వాళ్లకు వివరించి ఉన్న స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారూ. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అల్లవరపు నగేష్ నల్ల శీను పిల్లి చిన్న మట్ట గణేష్ పాపారావు శ్రీను కొరుప్రోలు శ్రీను సోము సత్తిబాబు తెలుగుదేశం పార్టీ నేతలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జీవకోటి ఆకలి తీర్చిన శాకాంబరీ దేవిగా పురుహూతికా అమ్మవారు అలంకరణ

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం





కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో పాత గేయ క్షేత్రంలో శ్రీ రాజరాజేశ్వరి ఉమా కుక్కేశ్వర స్వామి అమ్మవారి కి శాకాహారం అంటే కూరగాయలు. వివిధ కూరగాయలతో అలంకరించి పూజిస్తాము కనుక ఈ తల్లిని శాకంబరీ దేవి అంటాము. ఈ విధంగా పంట తొలిదశలో వున్న సమయంలో అమ్మవారిని పూజించడం వలన పంటలు సమృద్ధిగా పండుతాయనీ, పాడిపంటలకు లోటు ఉండదనీ విశ్వాసం. ఆహారాన్ని లోటు లేకుండా ప్రసాదించే చల్లని తల్లి ఈ శాకంబరీదేవి. శ్రీ కుక్కుటేశ్వర స్వామివారి దేవస్థానం లోఆషాడమాసం పురస్కరించుకొని సోమవారం శ్రీ పురుహూతికా అమ్మవారు శాకాంబరీగా దర్శనం ఇచ్చుచున్నారు. కావున యావన్మంది భక్తులు శాకాంబరీ ఆలంకరణలో అమ్మవారిని దర్శించి అమ్మవారి కృపకు పాత్రులు కావాల్సిందిగా సహాయ కమీషనర్ కార్యనిర్వహణాధికారి కోరారు

## ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్, పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యతనివ్వాలి - జిల్లా ఎస్పీ బిందు మాధవ్

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమమునకు 73 మంది ఫిర్యాదుదారులు సోమవారం హాజరై తమ సమస్యలను కాకినాడ జిల్లా ఎస్పీ కి స్వయంగా తెలియచేసుకున్నారు.ప్రజల నుండి జిల్లా ఎస్పీ నేరుగా ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకుని, సంబంధిత పోలీస్ అధికారులతో నేరుగా మాట్లాడి, సకాలంలో సమస్యలు పరిష్కరించ వలసిందిగా ఆదేశాలు, సూచనలు ఇచ్చారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేనటువంటి ప్రజలు జిల్లాలోని పోలీస్ స్టేషన్లలోను, సర్కిల్ కార్యాలయాలలోను, సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చునని, ఆ ఫిర్యాదులను ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఫిర్యాదులుగానే పరిగణించి, సకాలంలో సత్వర న్యాయం చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ తెలిపారు.

## డ్రంకన్ అండ్ డ్రైవ్ కేసుల లో ఆరుగురు వ్యక్తులను ప్రత్తిపాడు సబ్ జైలుకు తరలించిన కిర్లంపూడి పోలీసులు జగ్గంపేట సిఐ వై ఆర్ కె శ్రీనివాస్ వెల్లడి

ప్రజా భూమి కిర్లంపూడి




కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఆదేశాల పై రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా త్రాగి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేయడం జరిగింది సోమవారం కిర్లంపూడి పోలీస్ 9 మంది త్రాగి వాహనాలను నడుపుతున్న వ్యక్తులను ప్రత్తిపాడు కోర్టు ముందు హాజరు పరచ్చగా కోర్టు ఆరుగురు వ్యక్తులకు మూడు రోజులపాటు జైలు శిక్ష విధించగా ఆ వ్యక్తులను పత్తిపాడు సబ్ జైలుకు తరలించడం జరిగింది. అదేవిధంగా మరో ముగ్గురి కి పదివేల రూపాయలు చొప్పున 30 వేల రూపాయలు జరిమానా విధించడం జరిగిందని జగ్గంపేట పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ వై ఆర్ కె శ్రీనివాస్ తెలిపారు. ఇలా ఎవరైనా త్రాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు.

## మా తండ్రి ముద్రగడ ఆరోగ్యం నిలకడగా ఉంది తనయులు ముద్రగడ బాలు, ముద్రగడ గిరిబాబు

ప్రజా భూమి కిర్లంపూడి



మా తండ్రి మాజీ మంత్రి, వైసిపి పిఏసి సభ్యులు ముద్రగడ పద్మనాభం ఆరోగ్యం నిలకడగానే ఉందని ముద్రగడ తనయులు ముద్రగడ బాలు, గిరిబాబు సోమవారం తెలిపారు.మా తండ్రి ఆరోగ్యం పట్ల వస్తున్న వదంతులు నమ్మవద్దు అని దయచేసి అభిమానులు ఎవరూ ఆందోళన చెందవద్దని మీ అందరి అభిమానాలతో మా తండ్రి ఆరోగ్యం నిలకడగానే ఉందని, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి మా తండ్రి ఆరోగ్యం పై ఎప్పటికప్పుడు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని మెరుగైన వైద్య చికిత్స అందించాలని సూచించారు. మా కుటుంబం పట్ల మా తండ్రి ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకున్న వైయస్ జగన్మోహన్ రెడ్డి కి మా కుటుంబం జీవితాంతం రుణపడి ఉంటుందన్నారు. మా తండ్రిని పరామర్శించ డానికి వచ్చిన వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులకు,మా తండ్రి ఆరోగ్యం కోసం పూజలు నిర్వహించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎఫ్ ఆర్ ఎస్ యాప్ ను రద్దు చేయాలి - సీఐటియు జిల్లా కార్యదర్శి రాజ్ కుమార్

ప్రజా భూమి జగ్గంపేట





గర్భిణీలు, బాలింతలకు పోషణ ఆహారాన్ని అందించేందుకు ఏర్పాటు చేసిన ఎఫ్ ఆర్ ఎస్ యాప్ ను రద్దు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి సిహెచ్ రాజ్ కుమార్ డిమాండ్ చేశారు. సిఐటియు పిలుపుమేరకు సోమవారం స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాజ్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పోషణ ట్రాకర్ యాప్, బాల సంజీవిని యాప్ తీసుకువచ్చి లబ్ధిదారులను అంగన్వాడీ సెంటర్లకు దూరం చేసే విధానాలను అమలు చేస్తున్నారన్నారు. లబ్ధిదారులకు అందించే ఆహారం ఓటిపి ద్వారా ఈకెవైసి చేసి పోటో క్యాప్చర్ చేస్తేనే సరుకులు ఇవ్వాలనే నిబంధనలు పెడుతున్నారని, మొబైల్ ఫోన్లు సరిగా పనిచేయక అంగన్వాడీలు, లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ పనిచేయని పోన్లతో ఈ యాప్ లు ఎలా చేస్తారని యాప్ రద్దు చేసి, రిజిస్టర్ లో నమోదు సరుకులు ఇచ్చే విధానాన్ని అమలు చేయాలన్నారు. యాప్ రద్దు చేసేవరకు నిరసన కార్యక్రమాలు కొనసాగుతాయని, దానిలో భాగంగా ఈ మొబైల్స్ ను కార్యాలయంలో అందించే కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. అనంతరం సీడిపిఓ ఎమ్. పూర్ణిమ కు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అంగన్వాడీల అధ్యక్షురాలుసి హెచ్ రత్నం, కార్యదర్శి, పి. సుజాత, కోశాధికారివై వి రాజేశ్వరి, జి . రత్నం, రామలీల, గంగాభవాని, వి.అనంతలక్ష్మి, వై.శుభారత్నం, మూడు మండలాల అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు పాల్గొన్నారు.

## జగన్మోహన్ రెడ్డి ఆర్థిక ఉగ్రవాది

**అధికారణ అడ్డం పెట్టుకుని లిక్కర్ స్కామ్ లో 32.000 కోట్ల కుంభకోణంలో స్కాం లో జగన్మోహన్ రెడ్డి**

**తక్షణమే జగన్మోహన్ రెడ్డిని అరెస్ట్ చేయాలని మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ డిమాండ్ చేశారు**

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం పట్నం రాజుగారు కోటలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలోమాజీ ఎమ్మెల్యే ఎస్విఎస్ఎన్ వర్మ అధ్యక్షతన ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగన్ ఆర్థిక ఉగ్రవాది అని మళ్లీ తేలిందని అధికారాన్ని అడ్డం పెట్టుకొని లిక్కర్ స్కాంలో 32,000 కోట్ల కుంభకోణం జగన్ చేశారు, నెలకి 60 కోట్లు సీఎం హోదాలో ఉండి మద్యం కమిషన్ ద్వారా సంపాదిం చాడంటే ఏ స్థాయిలో సీఎం కుర్చీని అపవిత్రం చేశాడో అర్థం చేసుకోవచ్చు. జగన్ తక్షణమే అరెస్టు చేయాలి.అంతేకాదు జగన్ సంపా దించిన అక్రమ ఆస్తులన్నీ కూడా ప్రభుత్వం స్వాధీనం చేసుకొని పేదల సంక్షేమ పథకాలకు ఖర్చు పెట్టాలి, జగన్ లాంటి ఆర్థిక ఉగ్రవాది సమాజంలోనూ రాజకీయాల్లో ఉండడానికి ఏమాత్రం వీల్లేదు చట్టాలను అడ్డం పెట్టుకొని బెయిల్ ద్వారా బయటికి వచ్చి 11ఏళ్ల నుంచి రాజకీయాల్లో కొనసాగుతున్న వ్యక్తి, దేశంలో ఎవరూ లేరు. ఇలాంటి చీడ పురుగు సమాజంలో లేకుండా చూడాల్సిన బాధ్యత అందరికీ ఉంది. జగన్ తన తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకున్న లక్ష కోట్లు సంపాదించాడు, ఇప్పటికే సిబిఐ కేసులు నమోదు చేసింది. ప్రపంచమంతా జగన్ కుంభకోణాలు గురించి తెలిసి నోరేళ్ళ బెట్టారు.దీంతో జగన్ జైలుకు వెళ్లారు.. బయటకు వచ్చాడు.. మళ్ళీ సీఎం హోదా అడ్డం పెట్టుకొని మళ్ళీ కుంభకోణాలు చేశాడు. అసలు అవినీతి చేయడం అంటే జగన్కు మంచినీళ్ల ప్రాయంగా మారింది .సిట్ చార్జిషీట్ లో జగన్ మద్యం స్కాం లో ఎలా సంపాదించారు అనేది వివరించారు. మొత్తం స్కాం 3,200కోట్లు..ఈ డబ్బు జగన్ ప్యాలస్ లో ఎక్కడ ఉందో ఐటీ అధికారులు దాడులు చేయాలి. జగన్ దగ్గర బంధువు మిథున్ రెడ్డి వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు తూర్పుగోదావరి జిల్లా కోఆర్డినేటర్గా వ్యవహరించారు.


జగన్ అండదండలతో జిల్లాలో మైనింగ్..లెటరైట్ వ్యాపారులను బెదిరించి అడ్డంగా దోచుకున్నారు.కాకినాడ పోర్టు సెజ్ ను అరవిందోకి బలవంతంగా బెదిరించి రాయించడంలోనూ మిథు న్ రెడ్డి జగన్ కి అడ్డంగా సహకరించాడు.జగన్ అండ్ కో బ్యాచ్ అధికారం అండతో ఇష్టం సారంగా చెలరేగిపోయా రనేందుకు ఉదాహరణలు ఎన్నో ఉన్నాయి. మొన్న అసెంబ్లీ ఎన్నికల్లోను కూడా మిథున్ రెడ్డి భారీ స్థాయిలో మద్యం డబ్బు జిల్లాలో పంచి అరాచకం సృష్టించాడు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నేతలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రత్తిపాడు ఎంపీడీఓ, ఏ పి ఓ ఎన్ ఆర్ ఐ జి ఈ ఎస్ వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతు .... రైతు ఏపూరి సూర్యారావు

### పి జి ఆర్ ఎస్ లో ఫిర్యాదులు పట్టించుకోవడం లేదు

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు





పంచాయతీ రాజ్ శాఖ కమిషనర్ కి కాకినాడ జిల్లా కలెక్టర్కి సోమవారం ఫిర్యాదు చేసినట్లు చిన్న శంకర్ల పూడి గ్రామ రైతు ఏపూరి సూర్యారావు అలియాస్ శ్రీనివాస రావు తెలిపారు. ప్రత్తిపాడు మండలం చిన్నశంకర్లపూడి గ్రామంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ద్వారా నిర్మిస్తున్న పశువుల షెడ్లు (గోకులం షెడ్లలు) అర్హులైన రైతులను పక్కనపెట్టి దళారులకు కొమ్ము కాస్తూ భారీ అవినీతి అక్రమాలు పాల్పడుతున్న ప్రత్తిపాడు ఎంపీడీవో, ఎన్నారై ఈ జి ఎస్ ఏపీఓ ల పై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆయన పంపిన ఫిర్యాదుల పేర్కొన్నారు .ఇదే గ్రామానికి చెందిన కొంత మంది దళారులకు ఏటువంటి పశువులు లేని వారికి కార్ పార్కింగ్ కొరకు అక్రమంగా గోశాల నిర్మిస్తున్నారు. ఎటువంటి పశువులు లేని వ్యక్తులకు గోకులం షెడ్లు ఎలా మంజూరు చేశారని గత మే నెల 16వ తేదీన తాను స్వయంగా వెళ్లి ఎంపీడీవో ప్రతిపాడు కి ఏపీవో కి ప్రత్తిపాడు వారికి ఫిర్యాదు చేసినప్పటికీ నేటికీ ఎటువంటి విచారణ జరపకుండా దళారుల వద్ద నుండి కమిషన్లకు ఆశించి గోసాల శాంక్షన్ ఇవ్వడం జరిగిందన్నారు. చిన్న శంకర్ల పూడి గ్రామానికి చెందిన రైతులు ఏపూరి సూర్యారావు (శ్రీను) ఏపూరి సత్యనారాయణ అనువారు గోకులం షెడ్ కొరకు 2024 సంవత్సరం నవంబర్ 11వ తేదీన దరఖాస్తు చేసుకున్నప్పటికీ నేటి వరకు గోసాల నిర్మాణం కొరకు శాంక్షన్ ఇవ్వలేదుదళారులకు పశువుల లేనప్పటికీ రాజకీయ ఒత్తుల వల్ల పశువుల షెడ్లు మంజూరు చేయాల్సి వచ్చిందని అధికారులు చెప్పడం సిగ్గుచేటుఅన్నారు. ఎంపీడీఓ, ఏ పి ఓ లు ప్రభుత్వం నుండి జీతాలు తీసుకుంటూ ఒక రాజకీయ పార్టీకి కొమ్ము కాస్తు కేంద్ర ప్రభుత్వం నిధులు ఇంత భారీ స్థాయిలో దుర్వినియోగం అవుతున్నప్పటికీ పట్టించుకోకుండా బాధ్యత లేకుండా రాజకీయాలు చేస్తున్నటువంటి అధికారులపై చర్యలు తీసుకోవాలని (ఏపీ) కమిషనర్ పంచాయతీరాజ్ మరియు కాకినాడ జిల్లా కలెక్టర్ వారిని కోరుతున్నాను

ఇదే విషయం పై కమిషనర్ పంచాయతీ రాజ్ శాఖ అధికారులు కాకినాడ జిల్లా కలెక్టర్ వారు పూర్తిస్థాయిలో విచారణ జరిపి కేంద్ర ప్రభుత్వ నిధులు దుర్వినియోగానికి సహకరిస్తున్నటువంటి ప్రత్తిపాడు ఎంపీడీవో,ఏపీవో ప్రత్తిపాడు వారిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరుచున్నాను.అలాగే ప్రత్తిపాడు మండల వ్యాప్తంగా అర్హులైన సన్నా చిన్న కారు రైతులకు అందరికీ పశువుల షెడ్లు నిర్మాణం కొరకు అనుమతులు వెంటనే ఇప్పించాలని కోరుతున్నను.

## నిర్వశితుల భూములు సర్వేచేసి చూపించండి.

ప్రజాభూమి, వి.ఆర్.పురం.





బుట్టాయిగూడెం రామన్నగూడెం పరిధిలోని ఆర్ అండ్ ఆర్ పునరావాస కాలనీ నిర్వసీతులు కాలనీలకు వచ్చి 2సం :రాలు కావస్తున్నా, ఇప్పటి వరకు వారి సమస్యలు తీర్చటానికి పలకరించిన నాదుడే లేరని, నిర్వాసితులకు ఇచ్చిన భూములను సర్వేచేసి చూపించాలని, ఆదివాసి కొండరెడ్ల సంఘం నాయకులు అందెల సీతారామి రెడ్డి. వేట్ల ముత్యాలరెడ్డి అధికారులను కోరారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజనేతరుల భూములు మరియు గిరిజనుల భూములు కలిసి ఉండటం వలన, మా భూమి పరిధిలో వేసిన సర్వే రాళ్ళను గిరిజనేతర రైతులు పీకి పారివేయటం వలన, ఇది మాభూమి కదా అని వారినీ మేము అడుగుతే మీ భూమి అయితే సర్వే చేయించుకొని తీసుకోండి అని సదరు వ్యక్తులు చెప్పటం జరిగిందని అన్నారు. మాకు మా భూములు ఎక్కడెక్కడ ఉన్నాయో హద్దులు తెలవక కౌలు డబ్బులు కూడా మాకు సరిగా అందటం లేదు, ఇదే విషయం మా భూములను సర్వే చేసి సరిహద్దులలోని సర్వే రాళ్ళను వేసి మాకు చూపించండి అని రెవిన్యూ అధికారులకు, సంభంధిత సర్వేయర్ లకు చరవాణి ద్వారా మేము చెప్పగా వాళ్లు రేపు మాపు అంటూ వారం రోజులు అని కాలక్షేపం చేస్తున్నారనీ తెలిపారు. ఇప్పటికైనా సంభంధిత అధికారులు మా సమస్యని పరిగనన లోకి తీసుకొని సర్వే చేసి మా భూములు మాకు చూపించాలని వారు అధికారులను కోరుతున్నారు.

## దీనస్థితిలో ఉన్న అప్పలనాయుడుని కుటుంబ సభ్యులకి అప్పగించిన వివేకానంద సేవా సంస్థ సభ్యులు

**వివేకానంద సేవా సంస్థ సభ్యులు చేస్తున్న సేవలు అభినందినీయం పి హెచ్ సి చైర్మన్ వాగు రాజేష్**

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం




వివేకానంద సేవా సమితి సభ్యులు ప్రత్తిపాడు ప్రభుత్వ ఆసుపత్రి రోడ్డు పక్కన దీన స్థితిలో పిచ్చివాడిగా ఉన్న సరిధి అప్పలనాయుడు అనే ఆశామిని శుభ్రపరిచి అతని ఆరోగ్య పరిస్థితి అంతగా బాగోవలేక పోవడం తో ఏలేశ్వరం సి హెచ్ సి లో జాయిన్ చేసి వైద్య సేవలు అందించారు.అనంతరం విజయనగరం జిల్లా బుదరాయవలస గ్రామానికి చెందిన వ్యక్తిగా అతన్ని గుర్తించి అక్కడ గ్రామ పెద్దలను సంప్రదించి సమాచారం అంద జేసారు. ఈ సమాచారం అందిన వెంటనే ఆయన సోదరుడు సదిరి పాప నాయుడు వెను వెంటనే తరలి వచ్చి అప్పలనాయుడు ని తన ఇంటికి తీసుకొని వెళ్లారు.ఈ సందర్భంగా సి హెచ్ సి అభివృద్ధి కమిటీ చైర్మన్ వాగు రాజేష్ మాట్లాడుతూ వివేకానంద సేవా సమితి సభ్యులు చేస్తున్న సేవలు అమోఘమని,దీనస్థితిలో ఉన్న వ్యక్తిని కుటుంబ సభ్యుల చిరునామా తెలుసుకొని వారి వద్దకు చేర్చడం చాలా కష్టమైన పని అన్నారు.ఈ కార్యక్రమంలో వివేకానంద సేవా సమితి అధ్యక్షులు మైరాల నాగేశ్వరరావు,బుగత శ్రీనివాస్,స్వరూప్,ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మెజారిటీ నిర్వశితులు కోరుకున్న చోట ఇంటి స్థలాలు ఇవ్వాలి.

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



పోలవరం నిర్వాసిత ప్రజలకు పునరావాస కాలనీల విషయంలో, మెజారిటీ నిర్వశితులు కోరుకున్న చోట ఇంటి స్థలాలు ఇవ్వాలివాలని ఆర్ టి ఐ విభాగం జిల్లా అధ్యక్షులు బొడ్డు సత్యనారాయణ సంబంధిత ఉన్నత స్తాయి అధికారులను కోరారు. జిల్లా అధికార ప్రతినిధి చిక్కాల బాలు అధ్యక్షతన సోమవారం రేఖపల్లి గ్రామం వద్ద పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో చినమ్మట్టపల్లి సర్పంచ్ పిట్టా రామారావు, ఆర్ టీ ఐ విభాగం జిల్లా అధ్యక్షులు బొడ్డు సత్యనారాయణ మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు నిర్వసితులు అనగా వడ్డీగూడెం, విఆర్ పురం, వడ్డీగూడెం కాలనీ, విఆర్ పురం బీసీ కాలనీ రాజుపేట, గుండుగూడెం, తదితర గ్రామాలలో వున్నా గిరిజనేతర నిర్వశితులు గోకవరం పరిసర ప్రాంతలైన కోరుకొండ, కొత్తపల్లి, జగనదపురం, గిరిజనులకు తాంటికొండ, జడ్డంగి గ్రామాలలో నిర్వశితులు ఇంటి స్థలాలు చూడటం జరిగిందని, ఆ ప్రాంత స్థానిక రైతులు భూములు ఇచ్చుటకు ఒప్పుకొని చింతూరు ఐటీడీఏ పీవో వారిని కూడా కలిసి భూమికి సంబందించిన ఒరిజినల్ డాక్మెంట్స్ కూడా చూపటం జరిగిందని, పునరావాస కాలనీ లు ఇచ్చే విష్యం లో మెజారిటీ నిర్వశితులు కోరుకునే చోట ఇంటి స్థలాలు ఇవ్వాలని, జిల్లా అధికారులను పత్రిక ముఖంగా కోరారు. ప్రాజెక్టు పేరు చెప్పి నిర్వశితులు సర్వసం కోల్పోవటం జరుతుందనీ, ఇంత త్యాగం చేసే మాకు కనీశం కోరుకున్న చోట ప్రభుత్వం వారు ఇంటి స్థలం ఇవ్వక పోవటం బాధాకరం అని, సొంత ఊరిని ఒదిలి బయటికి వెళ్లి బ్రతకటం అంటే ఈ రోజులలో చాల కష్టం అని, అధికారులు ప్లేస్ చూసుకోమంటున్నారు చుసిన తరువాత అధికారులు చెబుతున్నారో లేక అధికార పార్టీ నాయకులు చెబుతున్నారో తెలియదు కానీ ఏదో ఒక కుంటి సాకు చెబుతూ ఆ ప్రాంతాల్లో ఇవ్వటం కుదరదు అని చెబుతున్నారని ఆరోపించారు. భూ సేకరణ చట్టం 2013 ప్రకారం నిర్వశితులు కోరుకున్న చోట పునరావాసం ఇవ్వాలని ఉండగా కొంత మంది అధికారులు దళారుల మాటలు నమ్మి ఇష్టం లేని చోటకు వెళ్ళలని నిర్వసితుల మీద ఒత్తిడి తేవటం మంచి పద్దతి కాదని, అలాగే జరిగితే నిర్వశితుల పక్షాన వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉంటుందని ప్రజలకు న్యాయం జరగటం కోసం నిర్వశితులతో ఆందోళనలు చేయటానికి సిద్ధంగా ఉన్నామని వారన్నారు, పోలవరం ప్రాజెక్టు ముంపు పేరు చెప్పి కొంత మంది వ్యక్తులు ఇంటి విలువ మారుస్తామని తక్కువ డబ్బులు పడ్డవారికి ఎక్కువ డబ్బులు ఇప్పిస్తామని, అదనంగా వచ్చిన దాంట్లో మాకు కొంత ఇవ్వాలని నిర్వసితులకు ఆశ చూపి మండలం లో కొంతమంది దళారులు నిర్వశితులను మోసం చేయటానికి ప్రయత్నం చేస్తున్నారని వారన్నారు. ఈప్రాంతం లో వున్నా గిరిజన, గిరిజనేతరులు. అమాయకులు కూలీ పనులు చేసుకుని బ్రతికేవారు వారు కాబట్టి ఐటీడీఏ పీవో, జిల్లా కలెక్టర్ విలీన మండలాల నిర్వశితుల ప్రజలపై ప్రత్యేక శ్రద్ధ చూపి దళారుల జోక్యం లేకుండా చూడాలని నిర్వశితులకు ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా చూడాలని వారన్నారు. ఈ కార్యక్రమం లో మండల కన్వీనర్ మాదిరెడ్డి సత్తిబాబు, మాజీ మండల కన్వీనర్ పొడియం గోపాలరావు, మండల నాయకులు చింతరేవు పల్లి పిసా అధ్యక్షులు కోటం జయరాజు, ఎస్సీ సెల్ నాయకులు మాచర్ల వెంగలరవు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి


# ఓపెన్ స్కూల్ ను సద్వినియోగం చేసుకోవాలి..ఎంఈఓ శ్రీదేవి

ప్రజాభూమి, పుట్లూరు.




ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం నిర్వహించే పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ ఓపెన్ స్కూల్ ను సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ శ్రీదేవి తెలిపారు. పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ ఓపెన్ స్కూల్ అడ్మిషన్స్ కు సంబంధించిన పోస్టర్స్ ను సోమవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల విద్యాధికారి ,ఏవో, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది,ఏపి ఎం,(వెలుగు)ఏపీవో, ఎన్ఆర్ఈజీఎస్, సిబ్బంది చేతుల మీదుగా పోస్టర్ని ఆవిష్కరించడం జరిగినది. ఈ సందర్భంగా14 సంవత్సరాలు నిండి చదవగలిగిన మరియు రాయగలిగిన వారు, బడి మధ్యలో మానివేసిన 14 సంవత్సరాల నిండిన వారికి పదవ తరగతి చదువుకునే అవకాశం. 15 సంవత్సరాలు నిండి,,పదవ తరగతి పూర్తయిన వారు ఇంటర్మీడియట్ కోర్సు చదువుకునే అవకాశం. సరళమైన సార్వత్రిక విద్యా విధానం.మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి తెలియజేశారు.

# నూర్భాష్ ఉద్యోగుల సంక్షేమ సంఘం నూతన కమిటీ ఎన్నిక

ప్రజా భూమి, అనంతపురం ప్రతినిధి




అనంతపురం జిల్లా దూదేకుల ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆత్మీయ సమావేశం అనంతరం నూతన కమిటీ ఎంపిక బైపాస్ రోడ్డు కళ్యాణ్ దుర్గం, రుద్రంపేట సర్వీసు రోడ్డు వద్ద ఉన్న "దూదేకుల భవనం" నందు రాష్ట్ర నాయకులు అధ్యక్షులు పగిడాల సిద్దయ్య అధ్యక్షతన ఎంపిక ప్రక్రియ జరిగింది. విద్యార్థుల విద్యాభ్యాసం కోసం విద్యార్థుల సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ పాటు పడాలని విద్యాభ్యాసం వల్లే ఉన్నత శిఖరాలను అధిరోహించ వచ్చునన్నారు. దూదేకుల సంక్షేమ సంఘం సమాజాన్ని ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అభివృద్ధి చేయాలని వక్తలు తెలియజేశారు. అనంతపురం జిల్లా దూదేకుల ఉద్యోగుల సంక్షేమ సంఘం నూతన అధ్యక్షులుగా చిలకల మస్తాన్, ప్రధాన కార్యదర్శిగా రిటైర్డ్ టీచర్ షేక్షావలి, కోశాధికారిగా బాబయ్య, ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్ గా అక్బర్, గౌరవ అధ్యక్షులుగా డాక్టర్ బ్రహ్మం, ఉపాధ్యక్షులుగా బాబయ్య, రవీంద్ర, బావాజీ, నబి రసూల్, బాబా, మార్కెట్ యార్డ్ రాజకుల్లాయప్ప, వజ్రకరూర్ మాజీ సర్పంచ్ దస్తగిరి, వన్నూర్ బీ, అల్లాబకాష్, మహబూబ్ బాషా, సుభాన్, వజీర్ భాషా, భాషా, రఫీ, తదితరులను కమిటీ ఉపాధ్యక్షులుగాను, కార్యదర్శులుగాను ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో చమన్ సాహెబ్ కుమారుడు డాక్టర్ ఉమర్ ముక్తియార్, %ణఔపీూ్రాణ% సలీం, సంఘ నాయకులు రిటైర్డ్ టీచర్ కనుముక్కల ఖాసిం, రిటైర్డ్ పి ఈ టి మహబూబ్ సాహెబ్, రఫీ, వన్నూరప్ప, చాంద్ భాషా ఏకగ్రీవంగా ఎన్నికైన దూదేకుల ఉద్యోగుల సంక్షేమ సంఘం కమిటీని అందరూ ప్రశంసించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కుల పెద్దలు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# పుట్లూరు మండలానికి తహసిల్దార్ ను నియమించిండి, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం.

ప్రజాభూమి, పుట్లూరు.




పుట్లూరు మండల సమితి ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కార్యాలయం లో స్పందన కార్యక్రమంలో ఆర్డీఓ మలోల కు ఆర్జీ ఇవ్వడం జరిగినది ఈసందర్భంగా ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీటి రామాంజనేయులు , రైతు సంఘం మండల అధ్యక్షుడు ఎన్.గోపాల కృష్ణలు మాట్లాడుతూ పుట్లూరు మండలానికి నెలలు గడుస్తున్న తహసిల్దార్ లేకపోవడంతో చాలా ఇబ్బందులు అవుతున్నాయని మండలానికి తహశీల్దార్ ను నియమించాలని తాసిల్దారు లేక మండల ప్రజలు మరియు రైతులు విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారు కొద్ది రోజులుగా రైతులు భూములకు సంబంధించిన 1%దీ% అడంగల్ ఇతర సమస్యలతో తహశీల్దార్ గారి కోసం ఆఫీస్ చుట్టూ తిరుగుతూ చాలా విధాలుగా ఇబ్బందులు పడుతున్నారు అదేవిధంగా స్కూల్ విద్యార్థులు క్యాస్ట్ , ఇన్కమ్ సర్టిఫికెట్లు కోసం అప్లై చేసుకుని తహశీల్దార్ గారి కోసం ఎదురుచూస్తున్న పరిస్థితి నెలకొంది కావున తమరు పుట్లూరు మండల ప్రజలు మరియు రైతులు, విద్యార్థులు ఎదుర్కొన్నటువంటి సమస్యలను దృష్టిలో పెట్టుకొని వెంటనే తహశీసిల్దార్ గారిని నియమించాలని కోరుచున్నాము ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ చిన్న కులయప్ప రైతులు మారుతి నాగేశ్వరయ్య పాల్గొన్నారు.

# కంచి సముద్రంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం

ప్రజా భూమి, లేపాక్షి



మండల పరిధిలోని కంచి సముద్రం గ్రామంలో నియోజకవర్గ టిడిపి నేత నాగరాజు ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఇంటింటా తిరుగుతూ ఎన్ డి ఏ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. హిందూపురం నియోజకవర్గంలో ఏడాది కాలంలో ఎమ్మెల్యే బాలకృష్ణ చేసిన అభివృద్ధి పనులను వివరించారు. సంక్షేమ పథకాల కరపత్రాలను పంచిపెట్టారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ, ఎన్డీఏ ప్రభుత్వ పాలనలో ప్రజలు ప్రశాంతంగా జీవనం కొనసాగిస్తున్నారు అన్నారు. ఇప్పటికే తల్లికి వందనం పథకం, ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాన్ని ప్రభుత్వం అమలు చేయడం జరిగిందన్నారు. అనుకున్న సమయానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంక్షేమ పథకాలను అమలు చేస్తారని నాగరాజు పేర్కొన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు చంద్రశేఖర్ గౌడ్, శ్రీ రామిరెడ్డి, శనివారమప్ప లతోపాటు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తిపై కేసు నమోదు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురంలో పోలీసుల సిబ్బంది విధులకు ఆటంకం కలిగించిన ఓ వ్యక్తిపై కేసు నమోదు చేసి అరెస్టు చేయడంతో పాటు 14 రోజులు రిమాండ్ కు పంపినట్లు హిందూపురం టూ టౌన్ సిఐ తెలిపారు.

హిందూపురం పట్టణంలో రహమత్ పురం ప్రాంతానికి చెందిన మహమ్మద్ ఇర్ఫాన్ వ్యక్తి ఆదివారం రాత్రి మద్యం మత్తులో ఉండి విధుల్లో ఉన్న పోలీసు సిబ్బందిపై అసభ్యంగా ప్రవర్తించి, విధులకు ఆటంకం కలిగించిన సదరు వ్యక్తిని అరెస్టు చేసినట్లు తెలిపారు. ఈ మేరకు న్యాయస్థానంలో హాజరు పరచగా 14 రోజుల రిమాండ్ విధించినట్లు తెలిపారు.గత రెండు రోజుల క్రితం హిందూపురం పట్టణంలో శాంతిభద్రతలు, క్రమశిక్షణ పట్ల పోలీసులు గట్టి చర్యలు తీసుకుంటున్నారు.అలాంటి సమయంలో సదరు వ్యక్తి పోలీస్ విధులను నిర్లక్ష్యంగా, అధికారులకు అడ్డంగా వ్యవహరించటం, అసభ్య పదజాలం ఉపయోగించడం, విధులకు ఆటంకం కలిగించడం వంటి చర్యలకు పాల్పడినట్లు విచారణలో వెల్లడయిందన్నారు.ఈ ఘటనను తీవ్రంగా తీసుకున్న జిల్లా ఎస్పీ ఆదేశాలమేరకు, ఇర్ఫాన్పై తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవడంతోపాటు, అతని మీద రౌడీషీట్ తెరిచినట్టు తెలిపారు. ఇది ఇంతటితో ఆగదని, భవిష్యత్తులో కూడా ఇతని కార్యకలాపాలపై నిఘా ఉంచుతామన్నారు.విధుల్లో ఉన్న పోలీస్ సిబ్బందిపై ఎవరైనా దురుసుగా ప్రవర్తించినా, విధులకు ఆటంకం కలిగించినా, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినా, పోలీస్ శాఖ పరంగా అటువంటి వారిపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పోలీసులు ప్రజల రక్షణకోసం నిరంతరం పాటుపడే వారని ప్రతి ఒక్కరూ గుర్తించాలని సిఐ సూచించారు.

# సిపిఐ ఆధ్వర్యంలో 4వ మహాసభలు

ప్రజాభూమి, పుట్లూరు.




భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పుట్లూరు మండల 4 వ మహాసభలను మండల కార్యదర్శి పెద్దయ్య అధ్యక్షత నిర్వహించడం జరిగినది.ఈ మహాసభలకు. ముఖ్య అతిథులుగా. జిల్లా సహాయ కార్యదర్శి, పాల్యం, నారాయణస్వామి, నియోజకవర్గ కార్యదర్శి పి నారాయణస్వామి , హాజరు కావడం జరిగినది.4వ, మండల మహాసభల సందర్భంగా మండల కేంద్రంలోని ర్యాలీ అనంతరం మోడల్ స్కూల్ సర్కిల్ నందు మహాసభ జరుపుకోవడం జరిగినది.ఈ మహాసభల లలో జిల్లా సహాయ కార్యదర్శి పాల్యం నారాయణస్వామి మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం, మన రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం పొత్తుతో భాగంగా కేంద్ర ప్రభుత్వం నడుస్తున్నది. మన రాష్ట్ర ముఖ్యమంత్రి కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చి పోలవరం ప్రాజెక్టును తొందరగా పూర్తి చేసి రాష్ట్ర ప్రజలను నీటి సమస్యలను పరిష్కరించాలి. అలాగే మన రాష్ట్రానికి రావలసిన హక్కులను. పరిష్కార దిశగా కేంద్ర పై ఒత్తిడి తీసుకురావాలి.అలాగే రాష్ట్ర ప్రభుత్వం అధికారం కోసం అనేక మోసపూరిత సూపర్ సిక్స్ వాగ్దానాలు ఇచ్చి సంవత్సరాలు గడుస్తున్న పూర్తిగా అమలు చేయకపోవడం ఎంతవరకు సమంజసం, మహిళలకు ఉచిత బస్సు వాగ్దానాన్ని వెంటనే అమలు చేయాలి. విద్యుత్ ఛార్జీలు ,పెన్షన్ పెంచిన విద్యుత్ చార్జీలు కూడా తగ్గిస్తానని చెప్పి ట్రూ అప్, సర్దుబాటు, చార్జీల పేరుతో 15,485 కోట్ల రూపాయలు ప్రజలపై భారం మోపుతున్నారు.వెంటనే పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలి. లోకేష్ బాబు గతంలో స్మార్ట్ మీటర్లు బిగిస్తే పగలగొట్టండి అని రైతులకు పిలుపునివ్వడం జరిగింది. అధికారం వచ్చిన తర్వాత అదే స్మార్ట్ మీటర్లు దుకాణాలకు బిగిస్తున్నారు. వెంటనే వాటిని నిలిపి వేయాలి.నియోజవర్గ కార్యదర్శి, నారాయణస్వామి మాట్లాడుతూ! మన నియోజకవర్గం లోని హెచ్ ఎల్ సి కాల్వ ద్వారా ప్రతి ఎకరాకు నీళ్లు అందించాలి. అలాగే అనేక వాగ్దానాలు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ ఒక్క వాగ్దానాన్ని సక్రమంగా అమలు చేయకపోగా ఇప్పుడు సుపరిపాలన మొదటి అడుగు అని మన ఎమ్మెల్యే ఇంటింటికి ప్రచారం చేస్తున్నారు. ఎక్కడ ఇచ్చిన వాగ్దానాలు అమలు చేశారో ఎమ్మెల్యే చెప్పాలి అనంతరం మండల నూతన కమిటీ 13 మందితో ఎంపిక చేసి నాలుగో సారి మండల కార్యదర్శిగా, , పెద్దయ్య, మండల సహాయ కార్యదర్శులుగా, పెద్దిరాజు, బాలు ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది.ఈ కార్యక్రమంలో బి కేవస్ మండల కార్యదర్శి, మరిస్వామి, సహాయ కార్యదర్శులు, శ్రీనివాసరావు, చిన్న తిరుపతయ్య, ఈశ్వరయ్య, ఓబుల్ పతి, శాంత కుమారి, రమేష్, పెద్దన్న, వెంకట శివ, దావీద్, దేవరాజు, నడిపి నారాయణ, బలరాముడు, నారాయణ, బాల ఓబులేసు, కే లక్ష్మీనారాయణ, వెంకటేష్, ఆదినారాయణ, పాల్గొన్నారు.

# హిందూపురం నియోజకవర్గంలో అభివృద్ధి వైకాపా నేతలకు కనపడదా.

## ఎమ్మెల్యే బాలయ్యను విమర్శించే స్థాయి మీకు లేదు. విలేకరుల సమావేశంలో టిడిపి నేతలు.

ప్రజా భూమి,లేపాక్షి



హిందూపురం నియోజకవర్గంలో కోట్లాది రూపాయలు అభివృద్ధి పనులు జరిగాయని, ఆ అభివృద్ధి పనులు వైకాపా నేతలకు కనపడలేదా అని టిడిపి నాయకులు ప్రశ్నించారు. సోమవారం మండల కేంద్రమైన లేపాక్షిలో ఆర్ జే హెచ్ ఫంక్షన్ హాల్ లో మండల టిడిపి కన్వీనర్ అభిలాష్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నేతలు ఆనంద్ కుమార్, సిరి వరం క్రిష్టప్ప, రామాంజనమ్మ, వీర శేఖర్, మారుతి ప్రసాద్, ఎంపీటీసీ గంగాధర్, సూర్య ప్రకాష్, కొండూరు సింగిల్ విండో అధ్యక్షులు నరసింహులు మాట్లాడుతూ, హిందూపురం నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో అభివృద్ధి శూన్యమన్నారు. అభివృద్ధి పనులకు 100 రూపాయలు వెచ్చించిన పాపాన పోలేదన్నారు. దోచుకో, దాచుకో అన్న నినాదంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలన కొనసాగిందన్నారు. బాలయ్యను విమర్శించే స్థాయి మీది కాదన్నారు. ఎమ్మెల్యే బాలయ్య ఎక్కడ ఉన్నా హిందూపురం అభివృద్ధి పైనే దృష్టి సారించారన్నారు. ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి పులివెందులకు ఎన్నిసార్లు వచ్చారో మీకు తెలియదా అని ప్రశ్నించారు. ఇప్పటికే తల్లికి వందనం పథకం కింద ప్రతి విద్యార్థి తల్లుల ఖాతాకు సొమ్ము జమ అయిందన్నారు. గ్యాస్ సిలిండర్ల పథకం రాష్ట్రవ్యాప్తంగా అర్హులందరూ సద్వినియోగం చేసుకున్నారన్నారు. హిందూపురం నియోజకవర్గం లో ఇప్పటికే ప్రతి గ్రామంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు జరిగాయన్నారు. మురుగునీటి కాలువల నిర్మాణాన్ని చేపట్టడం జరిగిందన్నారు. పలు గ్రామాలకు రహదారులను నూతనంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అందులో భాగంగానే బిసలమానేపల్లి నుండి ఓబులాపురం వరకు, లేపాక్షి ప్రధాన రహదారి నుండి గలిబిపల్లి వరకు, మైదుగోళం ప్రధాన రహదారి నుండి గ్రామం వరకు తారు రోడ్ల నిర్మాణాన్ని చేపట్టడం జరిగిందన్నారు. వైకాపా పాలనలో ఇలాంటి ఉదాహరణలు చెప్పాలని వైకాపా నాయకులను టిడిపి నేతలు ప్రశ్నించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పులమతి అశ్వర్థ, ప్రభాకర్ రెడ్డి, శ్రీరామప్ప, లక్ష్మీనారాయణ రెడ్డి, డైరీ శ్రీ రామప్ప, అనిల్ కుమార్ లతో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు .

# బిజెపి జిల్లా ఉపాధ్యక్షులుగా తిరుమలేష్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



భారతీయ జనతా పార్టీ ఎస్సీ సత్యసాయి జిల్లా ఉపాధ్యక్షులుగా హిందూపురం పట్టణానికి చెందిన తిరుమలేష్ నియమితులయ్యారు. సోమవారం జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ జిల్లా నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. ఇందులో ఊడుగులపల్లి గ్రామానికి చెందిన తిరుమలేష్ కు జిల్లా ఉపాధ్యక్షుడిగా అవకాశం కల్పించారు. తిరుమలేష్ గత 2009 నుండి యువమోర్చా మండల అధ్యక్షుడిగా, యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా, యువ మోర్చా కడప జిల్లా ఇన్చార్జిగా, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా, ఎస్సీ మోర్చా రాయలసీమ ఇన్చార్జిగా, బిజెపి జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. తాజాగా ఆయనను జిల్లా ఉపాధ్యక్షులుగా నియమించడం పట్ల వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, తిరుపతి జిల్లా ఇంచార్జి పార్థసారథి తదితరులకు తిరుమలేష్ కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా సక్రమంగా నిర్వహించి పార్టీ అభివృద్ధికి, ప్రధాని నరేంద్ర మోడీ సుపరిపాలనను ప్రజలకు వివరించేందుకు శక్తివంతన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.

# అన్నదాత సుఖీభవ' లో పేరు లేని రైతులు 23వ తేదీ లోపు అర్జీలను సమర్పించాలి

ప్రజాభూమి,గుంతకల్లు ప్రతినిధి:



అర్హులై ఉండి అన్నదాత సుఖీభవ పథకం లబ్ధిదారుల జాబితాలో పేర్లు లేని రైతులు ఈనెల 23 వ తేదీ లోపు సంబంధిత రైతు సేవ కేంద్రంలో అర్జీలు సమర్పించాలని గుంతకల్లు మండల వ్యవసాయ అధికారిణి లీనా వసుంధర తెలిపారు. అర్హులైన ప్రతి రైతుకు అన్నదాత సుఖీభవ పథకం కింద ఆర్థిక సాయం అందాలన్నదే కూటమి ప్రభుత్వ ఆకాంక్ష అని పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం ఆమె ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ నంబరు 9552300009 కు మెసేజ్ చేసి ఆధార్ నంబరు నమోదు చేయడంతో అర్హత వివరాలు తెలుసుకోవచ్చునన్నారు. లబ్ధిదారుల జాబితాలో వారి పేరును తనిఖీ చేసుకోవడాన్ని సులభతరం చేసేందుకు వ్యవసాయ శాఖ టోల్ ఫ్రీ నంబరు, వెబ్సైట్ అడ్రస్ లను అందుబాటులో ఉంచిందన్నారు. అన్నదాత సుఖీభవ పోర్టల్ 'ఏఎన్ఎన్ఏడిఏటిహెచ్ఏఎస్ యుకెహెచ్ ఐబిహెచ్ఏవిఏ. ఏపీ.జిఓవి.ఐఎన్ లో 'స్టేటస్ చెక్' పై క్లిక్ చేసి, ఆధార్ నంబరును నమోదు చేయడంతో వివరాలు తెలుసుకోవచ్చని ఏఓ అన్నారు. టోల్ ఫ్రీ నంబరు 155251 నంబరుకు ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 7 గంటల లోపు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చు అన్నారు. రైతుల ఫిర్యాదుల స్వీకరణకు వీలుగా అన్నదాత సుఖీభవ పోర్టల్ లో గ్రీవెన్స్ మాడ్యూల్ అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. గ్రామస్థాయిలో ఫిర్యాదు చేయాలని భావిస్తే సంబంధిత రైతు సేవా కేంద్రంలోని వ్యవసాయ సహాయకుల లాగిన్ లో ఫిర్యాదుల స్వీకరణకు అవకాశం కల్పించినట్లు చెప్పారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# కరాటే పోటీలలో ప్రతిభ కనబరిచిన పాఠశాల విద్యార్థి అన్వితారెడ్డి

ప్రజాభూమి, గుంతకల్లు ప్రతినిధి:




గుంతకల్లు పట్టణంలోని పాఠశాల విద్యాసంస్థలో ఎనిమిదో తరగతి చదువుతున్న అన్విత రెడ్డి, కడప జిల్లా, కడపలోని మున్సిపల్ ఇండోర్ స్టేడియంలో ఆదివారం జరిగిన దక్షిణ భారత స్థాయి, కరాటే పోటీలలో గోల్డ్ మెడల్ సాధించింది. మరొక పోటీలలో ద్వితీయ స్థానం సంపాదించింది, ఈ సందర్భంగా గుంతకల్లు పట్టణంలో గల గోజూరియా కరాటే అకాడమీ మాస్టర్ దినేష్ మాట్లాడుతూ, మా అకాడమీ కి చెందిన 12 మంది బాల బాలికలు ఈ పోటీలలో పాల్గొన్నారని, వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన వారితో పోటీపడి, ప్రతి ఒక్కరూ ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు, ప్రశంసా పత్రాలు పొందారని తెలిపారు, ముఖ్యంగా ఈ పోటీలలో అన్విత రెడ్డి ఉత్తమ ప్రతిభ కనపరిచిందని తెలియజేశారు.

# స్వచ్ఛ ఆంధ్ర బ్యానర్ పై ప్రధాని ఫోటో లేకపోవడంపై బీజేపీ నేతలు ఆగ్రహం.

ప్రజాభూమి, లేపాక్షి



మండల కేంద్రమైన లేపాక్షిలో శనివారం ఎంపీడీవో నరసింహమూర్తి ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛభారత్ బ్యానర్ పై ప్రధాని మోదీ బొమ్మ లేకపోవడంతో బిజెపి మండల కన్వీనర్ నరసింహమూర్తి ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం ముందు సోమవారం నిరసన వ్యక్తం చేశారు. మండల పరిషత్ కార్యాలయానికి వెళ్లి ఈ విషయంపై ఎంపీడీవో ను నిలదీశారు. భవిష్యత్తులో ఇలాంటి పొరపాటు లేకుండా చూడాలని ఎంపీడీవో నరసింహమూర్తికి సూచించారు. ఇకపై ఇలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్త వహిస్తామని ఎంపీడీవో బీజేపీ నేతలకు తెలిపారు. కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ఆదిమూర్తి, నాయకులు నాగభూషణ, నరసింహమూర్తి, గోవిందరెడ్డి, ఆనందప్ప, రాజు, సాయికుమార్ గౌడ్, ఈశ్వర్, రమేష్, కీర్తన తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టంపై అవగాహన

ప్రజాభూమి, గుంతకల్లు ప్రతినిధి:

గుంతకల్లు మండల పరిధిలోని రైతు సేవ కేంద్రాల్లో విధులు నిర్వహిస్తున్న రైతు సేవ కేంద్ర సహాయకులకు సోమవారం గుంతకల్లు పట్టణంలోని మార్కెట్ యార్డ్ సమావేశ మందిరంలో సమాచార హక్కు చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అధికార యంత్రాంగంలో పారదర్శకత, జవాబుదారీతనం తీసుకురావడానికి ఈ చట్టం రూపొందించబడిందని ఉరవకొండ వ్యవసాయ శాఖ ఏడిఏ సత్యనారాయణ పేర్కొన్నారు. అధికారులు తమ వద్ద ఉన్న సమాచారాన్ని ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు పౌరులకు ఉన్న హక్కును చట్టబద్ధం చేయడం కోసం కేంద్ర సమాచార కమిషన్, రాష్ట్ర సమాచార కమిషన్ ఈ చట్టాన్ని నెలకొల్పాయన్నారు. సమాచార హక్కు చట్టం ద్వారా కోరిన సమాచారాన్ని 30 రోజుల్లోగా అందించాలని తెలిపారు. వ్యవసాయ శాఖలో అమలవుతున్న పథకాలపై రైతుసేవ కేంద్రాల సిబ్బందితో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు మండల వ్యవసాయ అధికారిణి లీనా వసుంధర, ఏఈఓ శివరాజ్, ఎంపీఈవోలు నాగరాజు, అనిత, రాజ్యలక్ష్మి వీఏఏలు అఖిల్, సురేష్, భార్గవి, అనూష, పీహెచ్ఏలు సాయి స్పందన, గౌసియా, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## పి ఫోర్ బంగారు కుటుంబం గురించి అవగాహన సదస్సు

### టిడిపి నాయకుడు ఎస్ గపూర్ రెహమాన్, సెక్రెటరీ చంద్ర.




ప్రజా భూమి ఒంటిమిట్ట: మండల పరిధిలోని నరవకాటిపల్లి గ్రామ సచివాలయం లో పి. 4.బంగారు కుటుంబం గురించి అవగాహనసదస్సు సచివాలయం సెక్రటరీ చంద్ర ఆధ్వర్యంలో నిర్వహించారు. సెక్రటరీ చంద్ర మాట్లాడుతూ ఇల్లు, భూమి, ఎలాంటి ఆర్థిక ఆధారం లేని కుటుంబాలను వ్యాపారావేత్తలు, విద్యావంతులు, దత్తత తీసుకొని అవసరమైన సహాయసహకారాలు అందించాలని కోరారు మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ఎస్. గఫార్ రహిమాన్ మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు పి. 4.బంగారు కుటుంబం ద్వారా ప్రతి నిరుపేద కుటుంబాలను ఆర్థిక స్థోమత ఉన్నవారు, వ్యాపార వేత్తలు, విద్యావంతులు ముందుకు వచ్చి దత్తత తీసుకొని వారి కుటుంబాలకు సహాయ సహకారాలు అందించి, అందరితో సమానంగా ఉండాలని దీనివల్ల పేదరికం లేని రాష్ట్రంగా చేయాలనీ ముఖ్యమంత్రి ఆశయమని తెలిపారు. ఆర్థిక స్టామత ఉన్నవారు, వ్యాపారావేత్తలు, విద్యావంతులు ముందుకువచ్చి ముఖ్యమంత్రి ఆశయం లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.దత్తత తీసుకున్న వారికీ ప్రభుత్వం తరుపున సన్మానిచడం, వారికీ సహకారం అందిచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీ నరసమ్మ, వెంకటసుబ్బారెడ్డి, సెక్రటరీ చంద్ర, ఉపాధిహామి ఫిల్డ్ అసిస్టెంట్ ఓబులపతి, తెలుగుదేశం పార్టీ నాయకులు రాజారెడ్డి, యం. పెద్దసుబ్బయ్య, బి. నాగరాజు, సచివాలయం సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఆలయాల అభివృద్ధికి తోడ్పాటునందించండి

### - బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్



ప్రజాభూమి, వేంపల్లె

వేంపల్లి లోని ఆలయాల అభివృద్ధి కి తోడ్పాటునందించాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్ అన్నారు. ఈ మేరకు వారు సోమవారం తిరుపతి లో టీటీడీ పాలక మండలి సభ్యులు భానుప్రకాష్ రెడ్డి ని కలసి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వేంపల్లి లో గత ఆరు సంవత్సరాలుగా ప్రారంభానికి నోచుకోని టీటీడీ కల్యాణమండపాన్ని తెరిపించాలని కోరారు. అలాగే శ్రీ లక్ష్మీ వృషభాచలేశ్వర స్వామి దేవస్థానం లో నాయిబ్రాహ్మణులను నియమించేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. అలాగే గండి క్షేత్రానికి టీటీడీ నుండి రావాల్సిన బంగారు, వెండి తో పాటు లడ్డూ ప్రసాదం తయారు చేయుటకు పోటు నిర్మాణానికి కావాల్సిన నిధులను టీటీడీ శ్రీవాణి ట్రస్ట్ నుండి మంజూరు చేయించాలని కోరగా మంగళవారం జరిగే పాలకమండలి సమావేశం లో చర్చించి ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో బీజేపీ నేషనల్ కౌన్సిల్ సభ్యులు కె. రామచంద్ర రెడ్డి, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు దొంతు సుమన్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబోయిన రవియాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సర్పంచును పరామర్శించిన దంతలూరి కృష్ణ

ప్రజాభూమి పులివెందుల (లింగాల)



పులివెందుల నియోజకవర్గం లింగాల మండలం తాతిరెడ్డి పల్లి గ్రామ సర్పంచ్ మల్లికేశవ రెడ్డి ఆరోగ్యం బాగోలేదు అన్న విషయం తెలుసుకున్న దంతలూరి కృష్ణ సోమవారం తాతిరెడ్డి పల్లి గ్రామంలోని సర్పంచ్ నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయన తోపాటు మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పిఏ రవి శేఖర్ తదితరులు ఉన్నారు.

## వాహనదారులకు రికార్డులు తప్పనిసరి

### - సీఐ. నరసింహులు



ప్రజాభూమి, వేంపల్లె

వాహనదారులకు రికార్డులు తప్పనిసరి అని సీఐ. నరసింహులు అన్నారు. సోమవారం ఆయన స్థానిక పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలి, కడప రోడ్డు, తదితర ప్రాంతాలలో వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రైవింగ్ లైసెన్సులు, వాహనాలకు సరైన పత్రాలు లేని వాహనదారులకు జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు ఇంటి నుండి బయటకు వచ్చేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. వాహనాలకు సంబంధించిన పత్రాలు, డ్రైవింగ్ లైసెన్సులు వాహనంలో ఉంచుకోవాలన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకపోతే జరిమానాలు తప్పవని హెచ్చరించారు. మైనర్ పిల్లలు వాహనాలు నడపడం చట్ట రీత్యా నేరమని అన్నారు. మైనర్ పిల్లలకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మైనార్టీ సంక్షేమ ముఖ్య ప్రధాన కార్యదర్శిని కలిసిన దూదేకుల సంఘ నాయకులు

ప్రజాభూమి, పులివెందుల



ఆంధ్రప్రదేశ్ మైనార్టీ సంక్షేమ ముఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చిత్తూరి.ఐఏఎస్ ను సోమవారం మాజీ ఆంధ్ర ప్రదేశ్ నూర్ భాష కార్పొరేషన్ చైర్మన్ , ఆంధ్రప్రదేశ్ నూర్ భాషా దూదేకుల సంఘ రాష్ట్ర అధ్యక్షులు ఓతూరు రసూల్ సోమవారం ఆయన కార్యాలయంలో కలిసి నూరు బాషా దూదేకుల కులస్తుల సమస్యల మీద వినత పత్రాన్ని అంద జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దూదేకుల సమస్యలపై ఆయన సానుకూలంగా స్పందించి 24 వ తేదీన క్యాబినెట్లో మీ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో దూదేకుల హుస్సేన్,నూర్ భాషా సంఘం కనిగిరి నియోజకవర్గం అధ్యక్షులు పొద్దు టూరి బాజీ , విజయవాడ షేక్ కాసింబి ,నూర్ భాషా సంఘం నాయకులు పాల్గొన్నారు.

## జగ్గంపేట మండలం రైతు సేవా కేంద్రాల్లో యూరియా అందుబాటులో ఉంది... మండల వ్యవసాయ అధికారి ఎస్ నరసింహం

ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేట మండలంలో రామవరం, కాండ్రేగుల, మల్లి శాల గ్రామాలలో యూరియా అందుబాటులో లేదు మిగతా అన్ని గ్రామాల్లో ఉన్న రైతు సేవా కేంద్రాల్లో యూరియా అందుబాటులో ఉందని మండల వ్యవసాయ అధికారి ఎస్ నరసింహం ప్రకటనలో తెలియజేశారు. రెండు మూడు రోజుల్లో ఆ మూడు గ్రామాల్లో కూడా యూరియా అందుబాటులోకి వస్తుందని కావున రైతులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని యూరియా తీసుకు వెళ్లవలసిందిగా కోరుతున్నామని నరసింహం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట అగ్రికల్చర్ అసిస్టెంట్ శ్యామ్ పాల్గొన్నారు.

## అబ్దుల్ సుభాన్ సామాజిక సేవలు స్ఫూర్తిదాయకం ఆయన ఒక వ్యక్తి కాదు... వ్యవస్థ..!

**ఏక్తా యాంటీ కరప్షన్ నేషనల్ మీడియా ప్రెసిడెంట్ డా.సర్ఫరాజ్ జలాలి**

**జామియా నూరుల్లా ఇస్లామిక్ ట్రస్ట్ చైర్మన్ అబ్దుల్ సుభాన్ పేదలకు విందు,ఫించన్లు, కూరగాయలు పంపిణీ**






ప్రజాభూమి ఒంటిమిట్ట: జామియా నూరుల్లా ఇస్లామిక్ ట్రస్ట్ చైర్మన్ అబ్దుల్ సుభాన్ లాంటి దాతలు ఊరికి ఒకరు ఉంటే ఆకలి కేకలు, అనారోగ్యం, కష్టాలు పేదల గడప దాటి వారి ఇళ్లలోకి వెళ్ళవని ఏక్తా యాంటీ కరప్షన్ సంస్థ జాతీయ మీడియా అధ్యక్షులు డాక్టర్ సర్ఫరాజ్ జలాలి అన్నారు. జామియా నూరుల్లా ఇస్లామిక్ ట్రస్ట్ చైర్మన్, ప్రముఖ ఆయుర్వేద వైద్యులు డాక్టర్ ఖ్వారీ అబ్దుల్ సుభాన్ ఆదివారం ఒంటిమిట్ట మండలం మలకాట్ పల్లి క్రాస్ లోని మదరసా జామియా నూరుల్ ఇస్లాం ఆవరణలో భారీ విందు ఏర్పాటు చేశారు.నిరుపేదలు, వ్యాధిగ్రస్తులు, దివ్యాంగులకు ఒక్కొక్కరికి రూ. 500 చొప్పున నెలవారీ పెన్షన్లు, కూరగాయలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ సర్ఫరాజ్ మాట్లాడుతూ పేదలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పింఛన్లు పంపిణీ చేస్తుందన్నారు. అయితే అర్హులకు కొన్ని సర్టిఫికెట్లు, రేషన్ కార్డులు లాంటివి పొందటంలో ఆలస్యం అయితే వారికి సకాలంలో పింఛన్లు రావని చెప్పారు. ఉదారవాది అయిన అబ్దుల్ సుభాన్ అలాంటి వారిని గుర్తించి తన సొంత డబ్బులు ఒక్కొక్కరికి రూ. 500 లు చొప్పున ఇవ్వడం హర్షణీయమన్నారు. అబ్దుల్ సుభాన్ ఇక్కడ ఒక వ్యవస్థనే ఏర్పాటు చేశారని కొనియాడారు. కుల మతాలకతీతంగా ఆయన చేస్తున్న సామాజిక సేవలు ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమన్నారు. అనంతరం డాక్టర్ అబ్దుల్ సుభాన్ మాట్లాడుతూ ప్రతినెలా క్రమం తప్పకుండా మదరసాలో పింఛన్ల పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. తల్లి గర్భంలో ఉన్నప్పుడు మనకు ప్రపంచం అంటే ఏమిటో తెలియదన్నారు. ఆపై తల్లి ప్రసవించాక కనులు తెరుస్తామని, తదుపరి కనులు మూస్తే మరణమని ఈ మధ్యలోనిదే జీవితం అన్నారు. అవసరం ఉన్నవారికి సహాయం చేయడంలో ఎంతో ఆత్మ సంతృప్తి ఉంటుందన్నారు. ప్రపంచ సంపదంతా దేవునికి చెందుతుందని కానీ అది ఆయనకు తృణప్రాయం అన్నారు.మానవులం అయిన మనం జీవించినంత కాలం నీతి, నిజాయితీగా బ్రతకాలని సూచించారు. ప్రతి ఒక్కరూ తమ సంపాదనలో కొంత భాగం పేదలకు సహాయ సహకారాలు అందించేందుకు కేటాయించాలని, ఖురాన్ కూడా ఇదే చెబుతుందని అన్నారు. తన చివరి శ్వాస వరకు సామాజిక సేవ కార్యక్రమాలు కొనసాగుతా యని ప్రజాసేవను నిరంతరం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. అంతేకాకుండా పేదలకు ఉచితంగా ఆయుర్వేద వైద్యాన్ని అందిస్తున్నామని తెలిపారు.మదరసాలో ఉన్న ప్రతి ఒక్కరికి నాణ్యమైన విద్య, అన్ని రకాల వసతి సౌకర్యాలు కల్పించి వారిని ఉన్నతంగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏక్తా యాంటీ కరప్షన్ స్వచ్ఛంద సంస్థ జాతీయ చీఫ్ జనరల్ సెక్రెటరీ కె.అబ్దుల్ రెహ్మాన్, తమిళనాడు ఇన్చార్జ్ షేక్ మహబూబ్ బాషా, తెలంగాణ ఇంచార్జ్ షేక్ ఇమాముద్దీన్, స్టేట్ యూత్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్,ఒంటిమిట్ట పరిసర ప్రాంతాల ప్రజలు,ఇమామ్ లు,మౌజన్లు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

### ప్రజాసంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ బీటెక్ రవి

ప్రజాభూమి, పులివెందుల



రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని,కూటమి ప్రభుత్వం లో రాష్ట్రం సుభిక్షంగా ఉందని, ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని పులివెందుల టిడిపి ఇన్చార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి ) అన్నారు.పులివెందుల పట్టణంలోని భాకరాపు రంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం లో ఆయన సోమవారం పాల్గొన్నారు.ఈ సందర్భం గా ఆయన బాకరాపురంలో ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల వివరాలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో ప్రజలందరూ ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సారద్యం లో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వానికి ఏడాది పాలన పట్ల జనామోదం లభించిందని తెలిపారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్ర మానికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని ఆయన తెలిపారు. మున్ముందు కూడా మరిన్ని ప్రజలకు ఆమోదయోగ్యమైన సంక్షేమ పథకాలను అందిం చేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగాఉందన్నారు. మహిళలకు ఆగస్టు 15 నుండి ఉచిత బస్సు ప్రయాణం అందుబాటు లోకి తీసుకొచ్చేందుకు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయన్నారు. తల్లికి వందనంతో ప్రజలలో మంచి స్పందన వచ్చిందన్నా రు. అంతకు ముందుగా యర్రగుడి పల్లె టిడిపి నాయకుడు అంబక పల్లెమునయ్య ఆధ్వర్యంలో బాణా సంచాలు పేలుస్తూ గజమాలతో గణేష్ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు అన్నారెడ్డి ప్రసాద్ రెడ్డి,తూగుట్ల, మధుసూదన్ రెడ్డి, నల్లగారి భాస్కర్ రెడ్డి, రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ బాషా, కదిరి గంగాధర్ రెడ్డి, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పులివెందుల పై కూటమి ప్రభుత్వానికి చిన్నచూపు: ఇంజనీర్ల కొరత...అభివృద్ధి శూన్యం

### కూటమి ప్రభుత్వానికి పులివెందులపై అంత వివక్షత ఎందుకు కమిషనర్ కి అర్జీ సమర్పించిన చైర్మన్ ,కౌన్సిలర్లు

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పై కూటమి ప్రభుత్వానికి చిన్న చూపు అని ఇంజినీరింగ్ విభాగంలో ఉద్యోగుల కొరత ఉండడం తో పనులన్నీ పడకేసాయని, అభివృద్ధి నిలిచిపో యిందని మున్సిపల్ చైర్మన్ వల్లెపు వరప్రసాద్, వైస్ చైర్మన్ హఫీజ్, కౌన్సిలర్లు పార్లపల్లి కిషోర్, రాజశేఖర్ రెడ్డి లక్ష్మీ భార్గవి,ఖాదర్ భాషా, పురుషో త్తం, కో ఆప్షన్ నెంబర్ దాసరి చంద్రమౌళి లు అన్నారు. ఈ సందర్భంగా సోమవారం మున్సిపల్ కార్యాలయంలో పాత కౌన్సిల్ సభా భవనం లో మున్సిపల్ కమిషనర్ రాముడు ను వారు కలసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ వరప్రసాద్ మాట్లాడుతూ కొన్ని నెలలుగా ఇంజనీర్ల విభాగం నందు అసిస్టెంట్ ఇంజనీర్, డివిజనల్ ఇంజనీర్, శానిటరీ ఇన్స్పెక్టర్, మేనేజర్, పోస్టులు ఖాళీగా ఉన్నందున అత్యవ సరమైన పనులు, చిన్న పనులు కూడా చేయలేక పోవడం వలన ప్రజలు చాలా అవస్థలు పడుతు న్నారన్నారు. పట్టణంలో వీధి దీపాల కొరత, డ్రైనేజీ కొరత, డ్రైనేజీ పై మూతల కొరత, నీటి కొరత చాలా ఎక్కువగా ఉందన్నారు. ఏ చిన్న పని చేయాలన్నా కూడా ఇంజనీర్లు లేనిది ఏ పని చేసే దానికి వీలు లేదన్నారు. రెండు సంవత్సరాల నుండి స్వచ్ఛ సర్వేక్షన్ నుండి రెండు అవార్డు లు వచ్చాయన్నారు. కానీ ఇప్పుడు అధికారులు లేకపోవడం వల్ల మూడోసారి అవార్డు తీసుకురా లేకపోయాం అన్నారు. టెండర్లు జరిగిన పనులకు అగ్రిమెంట్లు చేయాలన్నా కూడా ఇంజనీర్లు లేరన్నా రు. ఎందుకు పులి వెందుల మున్సిపాలిటీ అంటే కూటమి ప్రభుత్వానికి ఇంత చిన్నచూపు అని ఆయన ప్రశ్నించారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఊరు కాబట్టే కూటమి ప్రభుత్వం ఇంత చిన్నచూపు చూస్తుందని మాకు అర్థమవు తుందని ఆయన అన్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి అధికారులను నియమిం చాలని ఆయన డిమాండ్ చేశారు. పై అధికారులు స్పందించకపోతే పర్యవసానాలు వేరే విధంగా ఉంటాయన్నారు. దానికి తగ్గట్టుగా చర్యలు కానీ, కార్యక్రమాలు గాని చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కొండయ్య, మస్తాన్ వలి తదితరులు పాల్గొన్నారు.

## బాబు షూరిటీ... మోసం గ్యారంటీ

### బాబు మోసాలను ప్రజలకు వివరించండి

ప్రజాభూమి, పులివెందుల (సింహాద్రిపురం)




చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చడంలో విఫలమ య్యారని, చంద్రబాబు నాయుడు చేసిన మోసాల ను ప్రజలకు వివరించాలని వైకాపా కన్వీనర్ దేవి రెడ్డి శ్రీకాంత్ రెడ్డి అన్నారు.సోమవారం సింహాద్రిపు రం మండలం కోరగుంటపల్లె గ్రామంలో ఆయన నాయకులతో కార్యకర్తలతో సమావేశం నిర్వహిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి నిర్వహించిన యాప్ గురించి ప్రతి ఒక్కరికి తెలియజేయాలన్నారు. అలాగే ఇంటింటికి వెళ్లి చంద్రబాబు నాయుడు మోసాల గురించి కరపత్రాలు అందజేయాలన్నారు.

## రమణారెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ప్రభుత్వ సలహాదారుడు నాగార్జునరెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల:




పోరుమామిళ్ల మండలం సిద్దవరం గ్రామంలో వైఎస్ఆర్సిపి ముఖ్య కార్యకర్త పాలకొలను రమణారెడ్డి (50) బెంగళూరు నుండి సోమవారం ఉదయం బస్సులో వచ్చి ఇంటికి పోయిన వెంటనే గుండెపోటు రావడంతో ఆసుపత్రికి తీసుకపోవడం మరి అక్కడనుండి కడపకు తీసుకొని పోతుండగా. హఠాత్ గుండెపోటు వచ్చి మరణించారని. మరణం వార్త తెలిసిన వెంటనే . వైయస్సార్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ప్రభుత్వ సలహాదారు పొత్తిరెడ్డి నాగార్జున రెడ్డి వారి శ్రీమతి సురేఖ రమణారెడ్డి భౌతికకాయానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది ఈ సందర్భంగా నాగార్జునరెడ్డి మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా వైయస్ రాజశేఖర్ రెడ్డి అన్న వైయస్ జగన్ అన్న ఎనలేని ప్రేమ అభిమానం గల వ్యక్తి. వైయస్సార్ పార్టీకి కీలక కార్యకర్తగా ఉన్న వ్యక్తి ఇలా చిన్న వయసులోనే హఠాత్ మరణం జరగడం వైయస్సార్ పార్టీకి తీరని లోటని నిజాయితీ నిబద్ధత కలిగిన ఒక ముఖ్య కార్యకర్తగా పార్టీకి పనిచేయడం జరిగిందని. ఆయన కుటుంబాన్ని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అన్ని విధాల ఆదుకోవాలని గత వైయస్ఆర్ జన్మదిన రోజున సిద్దవరం అగ్రహారం లో వైయస్ఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగిందని. నా వెంట పార్టీ అభిమానిగా తిరిగేవాడని ఆయన హఠాత్తుగా చనిపోవడం నాకు మా కుటుంబానికి చాలా బాధ కలిగించిన విషయమని. అలాగే ఆయన కుటుంబాన్ని ఓదార్చడం ఎవరి తరం కాలేదని గ్రామంలో ఒక మంచి వ్యక్తిని కోల్పోయామని అక్కడికి గ్రామ ప్రజలు అందరూ పార్టీలకతీతంగా తెలియజేయడం జరిగిందని. ఇటువంటి కార్యకర్తలు వైఎస్ఆర్ పార్టీలో చాలా అరుదుగా ఉంటారని . నాగార్జున రెడ్డి అన్నారు.



## ప్రతి ఒక్క వాహనదారుడు తప్పనిసరి, హెల్మెట్, లైసెన్సు కలిగి ఉండాలి : సీఐ చాంద్ భాష

ప్రజాభూమి, పులివెందుల

ప్రతి ఒక్క వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్, లైసెన్సు తప్పనిసరిగా కలిగి ఉండాలని సిఐ చాంద్ భాషా అన్నారు.సోమవారం పట్టణములోని రోడ్డులో సిబ్బందితో కలిసి ద్విచక్ర వాహనాలను తనిఖీ నిర్వహించారు. లైసెన్సులు లేని వారికి జరిమానా విధించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ , లైసెన్సులు కలిగి ఉండాలన్నారు. తల్లిదం డ్రులు మైనర్ బాలురకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. బైక్ రేసింగ్ చేస్తున్న యువతను ఆపి ఆయన కౌన్సిలిం గ్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.



## అమ్మవారికి చీరను సమర్పించిన వాసవి క్లబ్ కో ఆర్డినేటర్ పోలేపల్లి

ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి ఆషాడమాసపు సారెను సమర్పించిన వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ పోలేపల్లి వెంకట లక్ష్మీనారాయణ, హేమలత దంపతులు, వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ శ్రేయస్సును ఆకాంక్షిస్తూ పూజా కార్యక్రమము నిర్వహించడము జరిగినది, ఈ కార్యక్రమములో ఐఎసి ఆఫీసర్ సూరే ఉమాదేవి వాసవి విజన్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు వెలుగూరి వెంకటేశ్వర్లు మరి కొంతమంది వాసవియన్ లు పాల్గొనడము జరిగినది.

## విజిలెన్స్ తనిఖీల సమాచారంతో మెడికల్ షాపు బంద్

ప్రజాభూమి మార్కాపురం




మార్కాపురం పట్టణంలో విజిలెన్స్ తనిఖీలకువస్తున్నారనిసమాచారంతో మెడికల్ షాపులు బంద్ చేసిన షాపు యజమానులు..మెడికల్ షాపులలో గడువు తీరిన మెడిసిన్ అందుతున్నారని సమాచారం రావడంతో షాపు యజమానులు మెడికల్ షాప్ లో పనిచేసే వెళ్లారని సమాచారం. మెడికల్ షాపులలో జిల్లా మరియు మెడికల్ ఆఫీసర్లు తనిఖీలు చేయకపోవడంతో డివిజన్లో ఇష్టాన్ని రీతి రేట్లలో టాబ్లెట్లు అమ్ముతున్నారని సమాచారం రావడంతో విజిలెన్స్ అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## డైవర్షన్ పాలిట్రిక్స్ కోసమే అక్రమ అరెస్ట్ లు.

### - వైసీపీ నేత మైనార్టీ నేత సయ్యద్ గౌస్ మోహిద్దీన్ వెల్లడి

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం రాష్ట్రంలోని సమస్యల నుంచి ప్రజల దృష్టిని పక్కదారి మళ్లించేందుకే కూటమి సర్కార్ వైసీపీ నేతల అక్రమ అరెస్ట్ లు చేస్తోందని వైసీపీ నాయకులు సయ్యద్ గౌస్ మోహిద్దీన్ విమర్శించారు.వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డిని ఈ సర్కార్ అక్రమంగా అరెస్ట్ చేసిందని ఆయన తీవ్రంగా ఖండించారు. అక్రమ అరెస్ట్ లతో వైసీపీని అడ్డుకోలేరని, ఎన్నికలు ఎపుడొచ్చినా విజయం తమ పార్టీదేనని ఆయన స్పష్టంచేశారు. ఈ అక్రమ అరెస్ట్ ల పట్ల రాష్ట్ర ప్రజలు కూడా తీవ్ర ఆగ్రహంతోవున్నారని, ఎన్నికల సమయంలో జవాబిచ్చేందుకు వారు సిద్దమవుతున్నారని పేర్కొన్నారు. అక్రమ అరెస్ట్ లు ఆపి ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల పై మరియు రాష్ట్ర సమస్యలపై దృష్టి పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. సూపర్ సిక్స్ అమలుపై ప్రజలు ప్రశ్నించకూడదని బావించిన కూటమి సర్కార్ వారి దృష్టిని మళ్లీంచేందుకు వైసీపీ నేతల అక్రమ అరెస్ట్ లు చేస్తున్నారని ఆయన విమర్శించారు. ప్రజలు ఎంతో విజ్ఞులని, కూటమి సర్కార్ ఏం చేస్తోందో వారికి తెలుసన్నారు. ఇప్పటికైనా అక్రమ అరెస్ట్ లు ఆపి ప్రజా సమస్యల పరిష్కారానికి కూటమి సర్కార్ ముందుకెళ్తే బాగుంటుందని ఆయన హితవు పలికారు.

## మార్కాపురంలో ఆర్యవైశ్య వధూవరుల పరిచయ వేదిక

ప్రజాభూమి మార్కాపురం




మార్కాపురం ఆర్యవైశ్య వధూవరుల పరిచయ కార్యక్రమం మార్కాపురం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం నందు ఆర్యవైశ్య వధూవరుల పరిచయ కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమం మార్కాపురం అవోపా, ఆర్యవైశ్య సంఘం మరియు వాసవి సమాచార కేంద్రం సంయుక్తంగా ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన అవోపా గౌరవాధ్యక్షులు సూరే వెంకటేశ్వర్లు గారు మాట్లాడుతూ మార్కాపురం నుండి 100 వందమంది బయోడేటాలను సేకరించడం జరిగిందని, ఇతర జిల్లాలతో కలిపి మొత్తం వెయ్యి మంది బయోడేటాలతో కలిపిన పుస్తకం వధూవరులకు ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. అవోపా అధ్యక్షులు చీదెళ్ల లక్ష్మణరావు మాట్లాడుతూ అవోపా అన్నదాన కార్యక్రమం, దుస్తుల పంపిణీ కార్యక్రమం వంటి సేవా కార్యక్రమాలతో పాటు వధూవరుల పరిచయ వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని దీనిని ఆర్యవైశ్యులు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు శ్రీ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ అవోపా చేస్తున్న కార్యక్రమాలు చాలా గొప్పవని తెలియజేశారు. అనంతరం వచ్చిన వధూవరులను వేదిక వద్దకు ఆహ్వానించి వారి బయోడేటాలను తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పుస్తకావిష్కరణ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సెక్రటరీ సుబ్బారావు, ట్రెజరర్ రామడుగు రమేష్, రీడింగ్ రూమ్ అధ్యక్షులు బాల సుబ్బారావు, అవోపో సెక్రటరీ సుబ్రహ్మణ్యం, ఆర్గనైజ్ సెక్రటరీ సుబ్బారావు, వాసవి మ్యాట్రిమోనీ కన్వీనర్ పి పి టి సురేష్, రాష్ట్ర అవోప నెంబర్ రామ శేఖర్, ఏపీ జిపి బ్యాంక్ చీఫ్ మేనేజర్ సందీప్, చార్టెడ్ అకౌంట్ అజయ్, కనిగిరి వృద్ధాశ్రమ ట్రెజరర్ రంగనాయకులు, మార్కాపురం వధూవరుల పరిచయ వేదిక కన్వీనర్ రామకృష్ణ మరియు అవోపా కార్యవర్గ సభ్యులు గురుమూర్తి, రామ సుబ్బారావు, పిచ్చి రావు, ప్రసాదు తదితరులు పాల్గొన్నారు

## డ్రగ్ డెవలప్మెంట్ లో క్లినికల్ ఫార్మకాలజీ కీలకం

ప్రజాభూమి, రామచంద్రపురం

ఔషధ అభివృద్ధి లో క్లినికల్ ఫార్మకాలజీ పాత్ర కీలకమని బివన్ మెడిసెన్స్ డైరెక్టర్ నాగేశ్వర్ ఆర్. బుద్ధ తెలిపారు. సోమవారం రామచంద్రపురం మండలం వెంకట్రామాపురం సమీపంలోని సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాలలో. క్లినికల్ ఫార్మా కాలేజీ ఇన్ డ్రగ్ డెవలప్మెంట్ " అనే అంశంపై జాతీయ వర్కషాప్ను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి వక్తగా స్విట్జర్లాండ్ కి చెందిన నాగేశ్వర్ ఆర్. బుద్ధ మాట్లాడుతూ ఔషధం శరీరంలోకి ఎలా ప్రవేశిస్తుంది, ప్రవేశించిన తర్వాత దాని ప్రభావం ఎలా ఉంటుందని అంచనా వేయిడంలో క్లినికల్ ఫార్మా కాలజీ ప్రముఖ పాత్ర పోషిస్తుందని ప్రసంగించారు. ఈ కార్య క్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ యిం. నీరంజన్ బాబు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఎన్నో ఔషదాలు ప్రీ క్లినికల్ విభాగంలో విఫలమవు తున్నాయని, క్లినికల్ ఫార్మా,కాలజీ ద్వారా క్లినికల్ దశకు ఔషధాలు చేరుకుంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల బోధన సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.







## ఏ డే విత్ చైర్మన్..వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన తుడా చైర్మన్.

ప్రజా భూమి, తిరుపతి



రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి 'ఏ డే విడ్ తుడా చైర్మన్' కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. తుడా పరిధిలోని అన్ని నియోజకవర్గాలల్లో స్థానిక శాసనసభ్యులతో కలసి తుడా అధికారులు, స్థానిక ప్రభుత్వ అధికారులు కలసి పర్యటించి ప్రజల అవసరాలు గుర్తించి అక్కడే అనుమతులు మంజూరు చేసే విధంగా నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అదేవిధంగా ఆయా ప్రాంతాల్లో అనుమతులు లేని లేఅవుట్లను, అనుమతి లేని భవన నిర్మాణాలను గుర్తించి వారు తుడా అనుమతులు పొందే విధంగా చర్యలు తీసుకుంటారు. డ్రైనేజీ నిర్మాణాలు, సిసి రోడ్లు, చెరువుల బ్యూటిఫికేషన్, ప్రభుత్వ పాఠశాలలకు ఆట వస్తువులు మంజూరు చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమం పై సోమవారం తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి తుడా ధికారులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి వివరించారు. ఈ సందర్భంగా తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ తుడా భివృద్ధిపై రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు సానుకూలంగా ఉన్నారని కావలసిన నిధులు మంజూరు చేస్తామని సి ఎం హామీ ఇచ్చారని తెలియజేసారు.ప్రతి మండలంలో 5 నుంచి 10 కోట్లు తుడా నిధులతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని ఏఏ అభివృద్ధి పనులు కావాలో గుర్తించడానికి ఏ డే విడ్ తుడా చైర్మన్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. తుడాకు మంచి పేరు తీసుకువచ్చే విధంగా తుడా అధికారులు కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తుడా సెక్రటరీ శ్రీకాంత్, సూపర్డెంట్ ఇంజనీర్ కృష్ణారెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవీంద్ర, ప్లానింగ్ ఆఫీసర్ దేవి కుమారి ఇతర అధికారులు పాల్గొన్నారు.

## వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండండి: .ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు 55 వినతులు.

### కమిషనర్ ఎన్.మౌర్య

ప్రజా భూమి,తిరుపతి




వర్షాలు కురుస్తున్న తరుణంలో నగరంలోని ప్రజలు, అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య పిలుపునిచ్చారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని విభాగాల అధికారులతో మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్న తరుణంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులూ కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. కాగా డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఫోన్ ద్వారా 15 మంది తమ సమస్యలు తెలుపగా, 40 మంది నేరుగా వచ్చి వినతులు సమర్పించారు. తమ వార్డుల్లో సమస్యలు పరిష్కరించాలని డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, ఆర్.సి.మునికృష్ణ, కార్పొరేటర్లు అనీష్ రాయల్, పునీత కోరారు. అంబేద్కర్ విగ్రహం వద్ద చేపడుతున్న ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయాలని కార్పొరేటర్ ఎస్.కె.బాబు కోరారు. రైల్వే కాలనిలో డ్రైనేజీ సమస్య పరిష్కరించాలని, టిటిడి పరిపాలనా భవన పక్కన కాలువపై మూత వేయడం వలన చివర్లో ఇండ్లపైన చెత్త వస్తోంది పరిష్కరించాలని, వర్షాలు పడ్డ సమయంలో లీలామహల్ వద్ద రోడ్డు పై నీరు పారకుండా చర్యలు తీసుకోవాలని, రాఘవేంద్ర నగర్ వద్ద తెలుగు గంగ నీటిలో మురుగునీరు కలుస్తోంది పరిష్కరించాలని, పట్నూలు వీధిలో చిన్న కాలువలు ఉండడం వలన నీరు రోడ్లపై వస్తోంది, కొత్త కాలువలు ఏర్పాటు చేయాలని, కోటకొమ్మల వీధిలో ఎటువంటి అనుమతులు లేకుండా హెూటల్ నిర్వహిస్తున్నారు చర్యలు తీసుకోవాలని, ఫుట్ పాత్ లపై వ్యాపారాలు నియంత్రించాలని కోరారు. ఆయా విభాగాల అధికారులు సమస్యలను వెంటనే పరిష్కరించాలని కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, గోమతి, రెవెన్యూ అధికారులు సేతుమాధవ్, రవి, డీసీపీ ఖాన్, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్ర, హార్టికల్చర్ ఆఫీసర్ హరికృష్ణ, డి.ఈ.లు, ఏసిపి లు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు ఉన్నారు.

## అజెండాపై అసంతృప్తి వ్యక్తం చేసిన కౌన్సిల్ సభ్యులు -సమస్యలపై ఏ ఒక్కరూ స్పందించరంటూ ఆవేదన

### -అధికారులకు ఇష్టం వచ్చినట్టు ప్రతిపాదనలు సిద్ధం చేసుకుంటే ఎలా...

### -కౌన్సిల్ సమావేశంలో కౌన్సిలర్ల ఆవేదన

ప్రజాభూమి, హిందూపురం





హిందూపురం పాలక సంఘ అత్యవసర సమావేశం సోమవారం మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా అధికారులు 22 అంశాలతో కూడిన అజెండాను కౌన్సిల్ సభ్యుల దృష్టికి తీసుకువచ్చారు. అజెండాపై అటు అధికార టిడిపి కౌన్సిలర్లతో పాటు ప్రతిపక్ష వైసిపి కౌన్సిలర్లు సైతం తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేసి కౌన్సిల్ సభ్యుల దృష్టికి తీసుకువచ్చిన అభివృద్ధి పనుల్లో ఏ ఒక్కటైనా ఆయా వార్డు కౌన్సిలర్లకు అడిగి ప్రతిపాదనలు సిద్ధం చేశారా అంటూ పలువురు కౌన్సిలర్లు మండిపడ్డారు. కౌన్సిలర్ రహమత్ బీ తన వార్డులో ఇప్పటివరకు ఒక్క అభివృద్ధి పని సైతం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వార్డు అభివృద్ధి కోసం అధికారంలో ఉన్న టిడిపికి మద్దతు ఇచ్చినప్పటికీ ఒక్క పైసా కూడా తన వార్డుకు కేటాయించలేదని, చైర్మన్ ఎంపిక జరిగే వరకు మాకందరికి మాయమాటలు చెప్పి ఇప్పుడు కూరలో కరివేపాకులా తీసి పారేశారని ఆందోళన వ్యక్తం చేశారు. దీనికి తోడు ఏడవ వాడు కౌన్సిలర్ నాసిరా బాదు సైతం సమస్యల పరిష్కారం కావడం లేదని వాపోయారు. దీనిపై స్పందించిన చైర్మన్ రమేష్ కుమార్ గతంలో వైసిపి అధికారంలో ఉన్న సమయంలో అభివృద్ధి పై ఎందుకు ప్రశ్నించే లేదని, తాము అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు మాత్రమే అయ్యిందని, త్వరలో అన్ని వార్డులకు నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తామని కౌన్సిల్ సభ్యులు కాస్త ఓపికతో ఉండాలని సూచించారు. అధికారులకు ఇష్టం వచ్చిన విధంగా అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారని, తమ వార్డులో చాలా సమస్యలు ఉన్నప్పటికీ వాటిని ఏమాత్రం పట్టించుకోవడంలేదని 24 వ వార్డు కౌన్సిలర్ రాఘవేంద్ర మండి పడ్డారు. పలువురు కౌన్సిలర్లు ప్రతినెలా జరిగే కౌన్సిల్ సమావేశంలో కోట్లాది రూపాయల అభివృద్ధి పనులకు అధికారులు ఆమోదం తీసుకుంటున్నారని, అయితే పనులు ఎక్కడ చేస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. గతంలో వచ్చిన వరదల కారణంగా కేవలం హిందూపురం పురపాలక సంఘంలో రూ. 2 లక్షలు మాత్రమే నష్టం వాటిల్లినట్టు అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేయడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోందని కౌన్సిలర్ రాఘవేంద్ర అన్నారు. ఇక ప్రధాన రహదారులకు అడ్డంగా నిర్మాణం చేసుకున్న వాణిజ్య సముదాయ భవనాలకు పార్కింగ్ స్థలాలు లేకపోవడంతో వాహనదారులు రోడ్లలో వాహనాలు నిలపడం వల్ల ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం కలుగుతోందని, దీనిపై అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. పురపాలక సంఘంలో ఉన్న కరువు నిధులు మరమత్తుల పేరిట అధికారులు సిద్ధం చేసిన ప్రతిపాదనల పైన పలువురు కౌన్సిలర్లు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీనిపై సమగ్రంగా పరిశీలించి పనులు చేపట్టాలని సూచించారు. గందర గోళం మధ్యలోనే అజెండాలోని అంశాలను ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బలరామిరెడ్డి, కమిషనర్ మల్లికార్జున, మున్సిపల్ ఎగ్జిక్యూటివ్ దస్తగిర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ వాణి, ఏఈలు జనార్ధన్, శంకర్, ఆయా విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## పేద తల్లిదండ్రుల ఆశలకు అండగా మంత్రి కార్యాలయం

### స్పందన కార్యక్రమంలో 28 మంది బాలికలకు కేజీబీవీ ప్రవేశం కల్పించిన మంత్రి సత్య కుమార్ యాదవ్

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



ధర్మవరం నియోజకవర్గంలోని పలు పేద కుటుంబాల తల్లిదండ్రులు ఇటీవల ధర్మవరం లోని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ కార్యాలయాన్ని సంప్రదించి,తమ కుమార్తెలకు ధర్మవరం నియోజకవర్గంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో (కేజీబీవీ) ప్రవేశం కల్పించాలని విన్నవించారు. విషయాన్ని మంత్రి కార్యాలయ సిబ్బంది మంత్రి కి తెలియజేయగా, వెంటనే స్పందించిన మంత్రి సంబంధిత అధికారులతో మాట్లాడి 28 మంది బాలికలకు ప్రవేశం కల్పించాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు.ఆ ఆదేశాల మేరకు కార్యాలయ సిబ్బంది కేజీబీవీ పాఠశాల అధికారులతో సంప్రదించి సకాలంలో పిల్లలకు ప్రవేశం కల్పించారు. ఈ సందర్భంగా నేడు మంత్రి తరపున,ఆయన నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు,మంత్రి శుభాకాంక్షలతో కూడిన వ్యక్తిగత లేఖలను తల్లిదండ్రులకు అందించారు. ఈ అవకాశం మీ కుమార్తె ఉజ్వల భవిష్యత్తుకు నాంది అవుతుందని, నాణ్యమైన విద్య, [illegible] అభివృద్ధి, సంరక్షిత వాతావరణం ఈ పాఠశాలలో ఆమెకు లభిస్తాయని మంత్రి తెలిపారు.తదుపరి విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులను కూడా పంపిణీ చేశారు. కార్యక్రమాన్ని నిర్వహించిన హరీష్ బాబు మాట్లాడుతూ,ఈ విద్య అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పదో తరగతిలో మంచి మార్కులతో ఉత్తీర్ణులైతే,వారి ఇంటర్మీడియట్ చదువు బాధ్యతను కూడా మేమే తీసుకుంటాం అని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చంద్ర,బత్తలపల్లి మండల అధ్యక్షులు భాస్కర్,ధర్మవరం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కొంక నాగార్జున, పోతుకుంట రాజు, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల భిక్షాటన

ప్రజాభూమి, హిందూపురం టౌన్



పారిశుద్ధ్య కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ విధులు బహిష్కరించి గత నాలుగు రోజులుగా సమ్మె చేస్తున్నారు. అయినప్పటికి అటు పాలకులు, ఇటు అధికారులు స్పందించక పోవడంతో సోమవారం ఏపి మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిన్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పట్టణంలో కార్మికులు ర్యాలీ నిర్వహిస్తూ బిక్షాటన చేసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం ఎదుట సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా ఏపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిన్ ఫెడరేషన్ కార్యదర్శి జగదీష్ మాట్లాడుతూ, నెల రోజులుగా పారిశుద్ధ్య కార్మికులు వివిధ రూపాలుగా నిరసన కార్యక్రమాలు చేస్తున్నప్పటికి కార్మికులపై ప్రభుత్వానికి ఏ మాత్రం కనికరం కలగడం లేదన్నారు. మున్సిపాలిటీలో గత 35 సంవత్సరాలు గా పారిశుద్ధ్య కార్మికులు పారిశుద్ధ్య పనులు చేస్తూ పట్టణ సుందరీకరణకు సేవలందిస్తున్నారని తెలిపారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా చట్టం ప్రకారం పర్మినెంట్ చేయాలని చట్టాలు ఉన్నప్పటికీ ఆ దిశగా చర్యలు తీసుకుని కార్మికులను పర్మిట్ చేయడం లేదని వాపోయారు. అలాగే సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం కనీస వేతనాలు అన్ని రంగాల కార్మికులకు అమలు చేయాలని తీర్పులు ఉన్నప్పటికీ ఏ ప్రభుత్వం కనీస వేతనం అమలు చేయడం లేదని పేర్కొన్నారు. రిటైర్డ్ అయిన తర్వాత ఒక్క నయా పైసా కూడా ఇవ్వడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. 20 నుండి 25 సంవత్సరాలుగా మున్సిపాలిటీ ప్రజలకు సేవ చేసి, ఇటీవల మున్సిపాలిటీలలో పనిచేస్తూ మృతి చెందిన కార్మికుల స్థానాల్లో వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. వెంటనే కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు తీవ్రతరం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపి మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిన్ ఫెడరేషన్ అధ్యక్షులు మల్లికార్జున, కోశాధికారి ఆనంద్, నాయకులు గుర్నాథ్, రామచంద్ర, బాబయ్య, మూర్తి, శంకర, చంద్రశేఖర్, కుమార్, బాలాజీ, చంద్ర, మూర్తి, కవితమ్మ, గంగ రత్నమ్మ, శోభమ్మ, ఓబులమ్మతో పాటు కార్మికులు పాల్గొన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at Mohaneeswar Publications, H.No. 12/3/135, 5TH CROSS, SAINAGAR, ANANTAPURAMU-515001, Andhra Pradesh. and Published from H.No. 12/3/135, 5TH CROSS, SAINAGAR, ANANTAPURAMU-515001, Andhra Pradesh. Editor : K.PURUSHOTHAMA KUMAR.RNI NO:APTEL/2023/90641, Cell :9110780469/ 9502116677